నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
నల్లగొండ
శనివారం | సెప్టెంబర్ 28 , 2024 | www.navatelangana.com

మెరుగైన వైద్య సేవలందించాలి



నవతెలంగాణ-వేములపల్లి

108 ద్వారా మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా ప్రోగ్రాం మేనేజర్ నజీరుద్దీన్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో 108 అంబులెన్స్ ను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రమాదంలో గాయపడ్డ బాధితులను ఏ విధంగా అంబులెన్స్ లో చికిత్సలు అందించాలో ఎమర్జెన్సీ కేసుల్లో పాటించాల్సిన నియమ నిబంధనలను తెలియజేశారు. అనంతరం ఔషధాలను వాటి యొక్క నాణ్యతను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం సూపర్వైజర్ మధు, టెక్నీషియన్ వెలిజాల సైదులు, పైలట్ అరుణ్ నాయక్ పాల్గొన్నారు.

ఉద్దీపన పాఠశాలకు క్రీడా సామగ్రి అందజేత

నవ తెలంగాణ- నకిరేకల్

నకిరేకల్ పట్టణంలోని వివిఎం ఉద్దీపన పాఠశాలకు మదేల్ ఫౌండేషన్ అండ్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శుక్రవారం వాలీబాల్, క్రికెట్ కిట్, క్యారం బోర్డ్, రింగ్ బాల్ తదితర క్రీడా సామగ్రిని అందజేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ చైర్మెన్ చెరుకు సైదులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గంగాధరి భద్రయ్య, ఫౌండేషన్ వైస్ చైర్మన్ చెరుకు శ్రీనివాస్, నల్ల పాండరీ, పోగుల రాజేందర్, చిక్కుల లింగయ్య పాల్గొన్నారు.



ప్రపంచ శాంతిని కోరుకునేది కమ్యూనిజం మాత్రమే

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి

నవతెలంగాణ -నల్గొండ కలెక్టరేట్

ప్రపంచ శాంతిని కోరుకునేది కమ్యూనిజం మాత్రమేనని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని దుప్పలపల్లి, అంతయ్య గూడెం గొల్లగూడెం గ్రామ మహాసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ దేశాలు యుద్ధాలతో అతలాకుతలమవుతున్న తరుణంలో ప్రపంచానికి ఒక దిక్సూచిగా కమ్యూనిస్టు మార్క్సిస్టు పార్టీలు ఉన్నాయని, ప్రజల మధ్యల స్నేహ సంబంధాలు పెంచడం కోసం నిరంతరం కృషి చేస్తున్నాయన్నారు. పెట్టుబడి దేశాలు వాళ్ల వ్యాపార అవసరాల కోసం దేశాల మధ్య తగాదాలు పెడుతున్నారన్నారు. దేశంలో అధికారంలోకి వచ్చిన బీజేపీ కూటమి దేశ ప్రజల మధ్య కుల, మతాల విభేదాలను పెంచుతూ కాలం వెళ్లబుచ్చుతుందన్నారు. నిరుద్యోగం రోజురోజుకు పెరిగిపోతున్నా పట్టించుకోని బీజేపీ ప్రభుత్వ సంస్థలను ప్రయివేటు పెట్టుబడుదారులకు దార దత్తం చేస్తూ ప్రజా సంపదను దుర్వినియోగం చేస్తున్నదని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు రుణమాఫీ పూర్తి స్థాయిలో ఎటువంటి ఆంక్షలు లేకుండా చేయాలని, అప్పుడే ప్రజలు ప్రభుత్వాన్ని విశ్వసిస్తారని పేర్కొన్నారు. ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు నన్నూరివెంకటరమణారెడ్డి మాట్లాడుతూ తిప్పర్తి మండల వ్యాప్తంగా ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. మండలంలోని



కోటప్ప ముత్తడి పూర్తయితే మండలంలోని సగభాగం రైతులు వ్యవసాయానికి ఆ నీటిని ఉపయోగించుకుంటారని, ప్రభుత్వం పూర్తి చేయడంలో నిర్లక్ష్యం వహిస్తుందన్నారు. అర్హులైన వారికి రుణమాఫీ చేసి ఒంటరి మహిళలకు, వికలాంగులకు, వృద్ధులకు, వృద్ధాప్య పింఛన్లు సకాలంలో ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కార్యదర్శి మన్యం బిక్షం, సీఐటీయూ మండల కన్వీనర్ భీమ గాని గణేష్, మహిళా సంఘం తిప్పర్తి మండల బాధ్యురాలు జంజరాల ఉమా, పార్టీ మండల కమిటీ సభ్యులు దొంగరి వెంకన్న, శాఖ కార్యదర్శులు వంగాల యాదగిరి రెడ్డి, మైళ్ళ సైదులు, శంకరాచారి, కన్నెబోయిన చిన్న లింగయ్య, పెదలింగయ్య, శంకర్, శీను, మధుసూదన్, గోవర్ధన్, రేణుక, యాదమ్మ, విజయలక్ష్మి, కృష్ణమ్మ, పరశురాములు తదితరులు పాల్గొన్నారు.

ఏకమైన అధికార, విపక్షాలు..ఒంటరైన పాలకవర్గం

- పోడియం వద్ద నేలపై కూర్చొని నిరసన
- వాడీవేడిగా సాగిన మున్సిపల్ సమావేశం

నవతెలంగాణ-మిర్యాలగూడ



చాలా నెలల తరువాత జరిగిన మున్సిపల్ సమావేశం అధికార పార్టీ, విపక్షాలు ఒక్కటి కాగా పాలకపక్షం మరొక వర్గంగా మారడంతో సాధారణ మున్సిపల్ సమావేశం వాడీవేడగా సాగింది. శుక్రవారం స్థానిక మున్సిపల్ సమావేశ మందిరంలో సాధారణ సమావేశం నిర్వహించారు. అంతకుముందే అనేక అంశాలతో కూడిన ఎజెండాను తయారు చేసి కౌన్సిల్ సభ్యులకు అందచేశారు. శుక్రవారం ఉదయం 11గంటలకు మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్ అధ్యక్షతన జరిగిన సమావేశం ఎజెండా అంశాలను ప్రస్తావించకుండానే అధికారులు, సభ్యుల మధ్య ప్రశ్నలు, సమాధానాలతో గడిచిపోయింది. ఆయా వార్డుల్లో నెలకొన్న సమస్యలపై అధికారులు స్పందించడం లేదని కౌన్సిలర్‌లు జావిద్, ఇలియాస్, ఎండి.సలీం, ఉదయ్‌భాస్కర్‌లు సభలోప్రస్తావించారు. వార్డుల్లో మంచినీటి సమస్య తీవ్రంగా ఉందని, పారిశుధ్యం లోపించిందని, సమస్యలను అధికారులకు చెప్తే పట్టించుకోవడం లేదని, కౌన్సిల్ సభ్యులంటే అధికారులకు గౌరవం లేదని వ్యక్తం చేశారు. పదవీకాలం గడువు ముగుస్తుందని ప్రజాప్రతినిధులపై నిర్లక్ష్యం చేస్తున్నారని, కనీసం వార్డు ప్రజలనైనా గౌరవించాలని అధికారులను, కమిషనర్‌ను నిలదీశారు. దీంతో కౌన్సిల్ సమావేశంలో ప్రశ్నల వర్షం సాగింది. ప్రజాప్రతినిధులు సమస్యలపై ప్రశ్నలు వేస్తుండగా వాటికి ఆయా శాఖల అధికారులు సమాధానం చెప్తూ వచ్చారు.

ఆమోదం కాని ఎజెండా... అధికార, విపక్షాల వాకౌట్...

అనేక అంశాలతో ఎజెండాను రూపొందించి సభలో ప్రస్తావిస్తుండగా ఎజెండాలోని అంశాలను మొదలు పెట్టగానే అధికార పార్టీ కౌన్సిలర్లు ,ఎమ్మెల్యే వర్గీయులు ఎజెండాలో అనేక తప్పులు ఉన్నాయని, వాటిని ఆమోదం తెలవడం లేదని నిరసన వ్యక్తం చేసి వాకౌట్ చేశారు. పోడియం వద్ద నేలపై కూర్చొని నిరసన వ్యక్తం చేశారు. తక్షణమే చెత్త సేకరించే ఆటో డ్రైవర్లకు జీతాలు ఇవ్వాలని, ఎజెండాలో అంశాలను పున: పరిశీలించాలని సూచించారు. వీరు వాకౌట్‌చేసి సభలో నుంచి వెళ్లిపోగానే బీఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్లు అవే అంశాలను ప్రస్తావించి వారు సైతం వాకౌట్‌చేశారు. ఎమ్మెల్యే వర్గీయులైన 20 మంది కౌన్సిలర్లు, ప్రతిపక్షానికి చెందిన 8 మంది కౌన్సిలర్లు వాకౌట్ చేయగా చైర్మెన్ వర్గీయులైన కౌన్సిలర్లు మాత్రమే సభలో మిగిలిపోయారు. కోరం లేకపోవడంతో సభను వాయిదా వేస్తున్నామని, ఎజెండా పై చర్చించి మళ్లీ సమావేశం జరుపుతామని చైర్మెన్ భార్గవ్ ప్రకటించారు.

మానసిక వికలాంగురాలిపై లైంగికదాడి

- పోలీసులకు ఫిర్యాదు- కేసు నమోదు
- ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఘటన

నవతెలంగాణ-మిర్యాలగూడ

మానసిక వికలాంగురాలిపై లైంగికదాడి చేయగా గర్భవతి అయిన సందర్భంలో గర్భ స్రావం చేసేందుకు ముందు గోలీలు వాడగా అది వికటించి రక్తస్రావం కావడంతో అసలు విషయం శుక్రవారంఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఈ ఘటన నల్లగొండ జిల్లా వేములపల్లి మండలంలోని కామేపల్లి గ్రామంలో చోటు చేసుకుంది. పోలీసులు, బాధితులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని కామేపల్లి గ్రామానికి చెందిన 21 ఏండ్ల 90శాతం మానసిక, శారీరక వికలాంగురాలు ఇంటి వద్ద ఉంటుంది. తల్లి, అన్న కూలీ పనులకు వెళ్తుండగా ఇంటి వద్ద ఉన్న బాధిత వికలాంగురాలిని అదే గ్రామానికి చెందిన మోటం రాకేష్ బెదిరించి లోబర్చుకొని మూడు నెలలుగా లైంగిక దాడికి పాల్పడుతున్నాడు. గర్భవతి అయిన వికలాంగురాలికి గర్భస్రావం చేసేందుకు రాకేష్‌తోపాటు అతని తండ్రి దస్తగిరి ఏవో మందు బిళ్లలు మింగించారు. దీంతో రక్తస్రావం అయినట్లు బాధితురాలు సైగలతో చెప్పిన విషయాన్ని గుర్తించి బాధితురాలి తల్లి వేములపల్లి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. అంతకుముందు చికిత్స చేయిస్తామని రాకేష్, అతని తండ్రి దస్తగిరి, బాబాయి బాబుగిరి ఇంటికి తీసుకెళ్లారని ఈ విషయంపై వారిని నిలదీయగా తమపై ఇష్టం వచ్చినట్లు బూతులు తిట్టారని, ఎవరికైనా చెప్తే చంపుతామని బెదిరించారని ఫిర్యాదులో పేర్కొన్నారు. బంధుమిత్రుల సహకారంతో ఈనెల 20న ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేశారు.

సిఐ వీరాబాబు వివరణ

ఈ విషయంపై సీఐ వీరబాబును వివరణ కోరగా పిటిషన్ వచ్చిన వెంటనే విచారించి కేసు నమోదు చేసాం. కేసులో బాధ్యులైన వారందరిని అరెస్టు చేస్తాం. ఇందులో అధికారి పార్టీ నాయకుల ఒత్తిడి లేదు. కేసు విచారణ నిష్పక్షపాతంగా నిర్వహిస్తున్నాం.

ఉపాధి అవకాశాలు కల్పించాలి

దేవరకొండ: పట్టణంలోని జంగాల కాలనీ ప్రాంత వాసులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని సీపీఐ(ఎం)మండల కార్యదర్శి నల్ల వెంకటయ్య డిమాండ్ చేశారు. శుక్రవారం పట్టణంలోని జంగాల కాలనీ శాఖ మహాసభలో ఆయన మాట్లాడారు. పనుల్లేక ఈ కాలనీవాసులు ఇతర ప్రాంతాలకు పనుల కోసం వెళ్లవలసిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ఈ సమావేశంలో బిజిలి లింగయ, ఓడపల్లి యాదగిరి పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

- **మిర్యాలగూడ రూరల్:** మండలంలోని అవంతీపురం గురుసాయి వెల్ఫేర్ అసోసియేషన్‌లోగల మహిళలకు చీరెలను, పురుషులకు దుస్తులను కర్నాటి శేషయ్య జ్ఞాపకార్థంగా కర్నాటి మురళీకృష్ణ పంపిణీచేశారు. అదేవిధంగా కన్నెగుండ్ల ప్రత్యూష చదువు నిమిత్తం కాలం ప్రభాకర్‌రెడ్డి రూ.6వేలను అందజేశారు. కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ నాయకులు మురళీభాగ్యలక్ష్మీ , ఆనంద్, బిఎం.నాయుడు, లింగయ్య, రాంబాబు, బాల శ్రీనివాస్‌నాయుడు, రమేష్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.
- **చిట్యాల :** మండలం నూతన విద్యాశాఖ అధికారిగా బాధ్యతలు స్వీకరించిన సైదా నాయక్ ను శుక్రవారం మండల రిసోర్స్ సెంటర్ సిబ్బంది, స్థానిక మండల ప్రైవేట్ పాఠశాలల యజమానులు టీఎస్ యుటిఎఫ్ మండల శాఖ శాలువాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ అధ్యక్షులు బొప్పని యాదయ్య, ప్రధాన కార్యదర్శి యేశమల్ల నాగయ్య గోగి కార్ మాధవి, బాదం బిక్షపతి ,ప్రైవేటు పాఠశాలల వ్యవహర్తలు ఎండి జమీరుద్దీన్, ప్రకాశన్ , పెద్ది నరేందర్, గట్టు అలెగ్జాండర్ రెడ్డి, నమ్ముల ఆనందకుమార్, వెంకటేశ్వర్లు, పంతంగి నరసింహ, జూలకంటి వేణుగోపాల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.
- లయన్స్ క్లబ్ నల్లగొండ స్నేహ వారి ఆధ్వర్యంలో మండలంలోని నేరడ గ్రామ ఎంపీపీ ఎస్ కు ఐదు డెస్క్ బెంచీలను శుక్రవారం బహుకరించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి పానుగోతు సైదా నాయక్ , లయన్స్ క్లబ్ వైస్ డిస్ట్రిక్ గవర్నర్ కె.వి ప్రసాద్ , లయన్ యాస సరళ, జెడ్ సి ప్రదీప్ రెడ్డి , ఆర్ సి ఎం పద్మ క్లబ్ సభ్యులు చంద్రవతి,విజయ లక్ష్మి ప్రధాన ఉపాధ్యాయులు శరత్ ,ఉపాధ్యాయులు విజయ్ కుమార్ , నాగరాజు, శ్రీనివాసు తదితరులు పాల్గొన్నారు.
- షిరిడి సాయిబాబా 189 వ జన్మదిన సందర్భంగా చిట్యాల మండలం వట్టిమర్తి గ్రామం వద్ద గల శ్రీ షిరిడి సాయిబాబా మందిరంలో ఈ నెల 28 న మధ్యాహ్నం రెండు గంటల ఇరవై నిమిషాలకు చతుర్ముఖసాయి విగ్రహ ఆవిష్కరణ చేయనున్నట్టు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలోపాల్గొనాలని ఆలయ నిర్వాహకులు కే భోజరాజు తెలిపారు.
- **మర్రిగూడ :** మండల నూతన ఎంఈఓగా బిట్టు శ్రీనివాస్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో పలు పాఠశాలలో ఉన్న సమస్యలు పరిష్కరించి మండల విద్యావ్యవస్థ బలోపేతంకు కృషి చేస్తానని అన్నారు.బాధ్యతలు స్వీకరించి ఆయనను ఉపాధ్యాయ సంఘాల నాయకులు,కార్యాలయ సిబ్బంది శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.
- **కట్టంగూర్ :** మండల విద్యాధికారిగా కట్టంగూరు జెడ్ పి హెచ్ ఎస్ ప్రధానోపాధ్యాయులు అంబటి అంజయ్యకు అదనపు బాధ్యతలను నియమిస్తూ జిల్లా విద్యాధికారి ఉత్తర్వులు జారీ చేశారు. శుక్రవారం ఆయన మండల పరిషత్ కార్యాలయంలో బాధ్యతలను స్వీకరించారు. ఆయన కు ఎంపీడీవో జ్ఞాన ప్రకాష్ సూపరిటెండెంట్ చింతమల చలపతి ఉపాధ్యాయ సంఘాల నాయకులు అభినందనలు తెలిపారు.
- **వేములపల్లి :** పోషకాహార విలువలు పై బాల బాలికలకు, మహిళలకు అవగాహన కల్పించాలని ఎంఈఓ లక్ష్మణ్ నాయక్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో దామరచర్ల ప్రాజెక్టు పరిధిలోని అంగన్వాడి టీచర్లు ,ఆయాలకు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ రజిని, వైద్యులు డాక్టర్ సుచరిత, ఆర్ఐ స్పందన, అంగన్వాడీ టీచర్స్ రోజా, రజిత ,కలమ్మ, శోభ రాణి,తదితరులు పాల్గొన్నారు.

కొండా లక్ష్మణ్ బాపూజీ జీవితం నేటి సమాజానికి ఆదర్శం



క్లాక్ టవర్

- జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టీ.పూర్ణ చంద్ర

నవతెలంగాణ- క్లాక్ టవర్

కొండా లక్ష్మణ్ బాపూజీ జీవితం నేటి సమాజానికి ఆదర్శమని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టి.పూర్ణ చంద్ర అన్నారు.కొండ లక్ష్మణ్ బాపూజీ 109 వ జయంతిని పురస్కరించుకొని శుక్రవారం నల్గొండ జిల్లా కేంద్రంలోని హైదరాబాద్ రోడ్లో ఉన్న కొండ లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమం కోసం తన సొంత ఇంటిని త్రుణప్రాయంగా వదిలేసిన ఉద్యమ స్ఫూర్తి కొండా లక్ష్మణ్ బాపూజిది అని కొనియాడారు. కొండ లక్ష్మణ్ బాపూజీ మూడేళ్ల వయసులోనే తల్లిని కోల్పోయారని, ఎంతో కష్టపడి చదివి పైకి వచ్చారని తెలిపారు. మున్సిపల్ చైర్మెన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడారు. ఈ సందర్భంగా కొండ లక్ష్మణ్ బాపూజీ పై తడక యాదగిరి రచించిన పుస్తకాన్ని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విడుదల చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మెన్ అబ్బ గోని రమేష్ గౌడ్ ,బీసీ సంఘం అధ్యక్షులు దుడుకు లక్ష్మీనారాయణ, పద్మశాలి సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ స్ఫూర్తితో పవర్లూమ్ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ప్రజా పోరాటాలు నిర్వహిస్తామని తెలంగాణ పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ)జిల్లా ప్రధాన కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య అన్నారు.శుక్రవారం కొండా లక్ష్మణ్ బాపూజీ 109వ జయంతి సందర్భంగా పాలకేంద్రం ఎదుట బాపూజీ విగ్రహానికి ఆయన పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ పవర్ లూమ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) పద్మనగర్ ఏరియా అధ్యక్షులు గంజి నాగరాజు, జిల్లా ప్రచార కార్యదర్శి పసునూరి యోగానందం , పద్మ నగర్ ఏరియా కార్యదర్శి సూరపల్లి భద్రయ్య ,గంజి గిరి పసునూరి రాములు తదితరులు పాల్గొన్నారు.

కొండ లక్ష్మణ్ బాపూజీ జయంతిని పురస్కరించుకుని హైదరాబాద్ లోని ట్యాంక్ బండ్ వద్ద ఆయన విగ్రహానికి సమాచార హక్కు పరిరక్షణ సమితి, ఎలక్షన్ వాచ్ కమిటీ జాతీయ చైర్మెన్ డా. బొమ్మర బోయిన కేశవులు నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో మధు, హరికృష్ణ, నాగార్జున, సురేష్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నల్గొండ కలెక్టరేట్ : కొండా లక్ష్మణ్ బాపూజీ జీవితం నేటి సమాజానికి ఆదర్శమని అదనపు కలెక్టర్ శ్రీనివాస్ అన్నారు. కొండ లక్ష్మణ్ బాపూజీ 109 వ జయంతిని పురస్కరించుకొని శుక్రవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమం కోసం తన సొంత ఇంటిని త్రుణప్రాయంగా వదిలేసిన ఉద్యమ స్ఫూర్తి కొండా లక్ష్మణ్ బాపూజిది అని అన్నారు. కొండ లక్ష్మణ్ బాపూజీ మూడేళ్ల వయసులోనే తల్లిని కోల్పోయారని, ఎంతో కష్టపడి చదివి పైకి వచ్చారని తెలిపారు. కొండ లక్ష్మణ్ బాపూజీ క్రమశిక్షణ అందరికీ ఆదర్శమని, ప్రతి ఒక్కరూ క్రమశిక్షణతో ఉంటే ఏ స్థాయికైనా ఎదుగుతారని కొండా లక్ష్మణ్ బాపూజీ నిరూపించారని అన్నారు.ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో మోతిలాల్, జిల్లా కలెక్టర్ కార్యాలయ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణలో ఏదో ఒక జిల్లాకు కొండా లక్ష్మణ్ బాపూజీ పేరు పెట్టాలి : ఎమ్మెల్యే



చండూరు

చండూరు: తెలంగాణలో ఏదో ఒక జిల్లాకు కొండా లక్ష్మణ్ బాపూజీ పేరు పెట్టాలని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. గట్టుప్పల్ మండల కేంద్రంలో ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా ఆయన కాంస్య విగ్రహాన్ని ఎమ్మెల్యే ఆవిష్కరించారు. ఈ సందర్భంగాఆయన మాట్లాడుతూ తన చేతుల మీదుగా విగ్రహ ఆవిష్కరణ చేయడం అదృష్టంగా భావిస్తున్నా అన్నారు. తెలంగాణ కోసం పదవీత్యాగం చేసి పార్టీలకు అతీతంగాపోరాటం చేసిన గొప్ప వ్యక్తి కొండా లక్ష్మణ్ బాపూజీ అనికొనియాడారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ అధ్యక్షుడు కుంభం శ్రీనివాస్ రెడ్డి, మాజీ జెడ్పీటీసీ కర్నాటి వెంకటేశం, మాజీ సర్పంచ్ ఈడం రోజా,నాయకులు నామని జగన్నాథం, అవ్వారు శ్రీనివాస్, చేరుపల్లి భాస్కర్, ఆంజనేయులు పాల్గొన్నారు.

కొండ లక్ష్మణ్ అడుగుజాడలో ప్రజా పాలనా ప్రభుత్వం: ఎమ్మెల్యే

దేవరకొండ : తెలంగాణ కోసం తపించిన బాపూజీ కొండా లక్ష్మణ్



దేవరకొండ

అడుగుజాడల్లో ప్రజా పాలన ప్రభుత్వంపనిచేస్తోందని ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అన్నారు. ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా శుక్రవారం స్థానిక ఆర్డీఓ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలసి నివాళులర్పించారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ఎనలేని సేవలు అందించారని గుర్తు చేశారు. ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీకి కొండా లక్ష్మణ్ బాపూజీ పేరు పెట్టిన విషయాన్ని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ శ్రీరాములు, డీఎస్పీ గిరిబాబు ,మున్సిపల్ చైర్మెన్ అలంపల్లి నర్సింహా, సిరాజ్ ఖాన్,మాజీ ఎంపీపీ జాని యాదవ్, బిక్కు నాయక్ ,మాజీ జెడ్పిటిసి అరుణ సురేష్ గౌడ్, పిఎసిఎస్ చైర్మన్ డాక్టర్ వేణుధర్ రెడ్డి, మాజీ సర్పంచ్ పున్న వేంకటేశ్వర్లు, హన్మంతు వెంకటేష్ గౌడ్, సిరందాస్ కృష్ణయ్య, దేవేందర్ నాయక్, కౌన్సిలర్లు, తదితరులు పాల్గొన్నారు.

మిర్యాలగూడ : కొండా లక్ష్మణ్ బాపూజీ సమాజ సేవ స్ఫూర్తిదాయకం అని మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహ రెడ్డి అన్నారు.బీ ఆర్ ఎస్ పార్టీ కార్యాలయము, రెడ్డి కాలనీలో కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొండా లక్ష్మణ్ బాపూజీ తెలంగాణ ఉద్యమంలో తన విశేష కృషితో ప్రజలకు ఆదర్శంగా నిలిచారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసీ చైర్మన్ ధనావత్ చిట్టిబాబు నాయక్, మాజీ వైస్ చైర్మన్ యడవెల్లి శ్రీనివాస రెడ్డి, నాయకులు అన్నబీమోజు నాగార్జున చారి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ఎండి. ఇలియాస్ ఖాన్, కౌన్సిలర్లు కుర్రా చైతన్య, రమావత్ కమిలి భీమ్లు నాయక్, తలకొల సుజాత,



మిర్యాలగూడ

సాధినేని స్రవంతి శ్రీనివాస రావు, తిరుమలగిరి స్వర్ణలత వజ్రం, బల్లెం దేవకమ్మ అయోధ్య, మాలోతు రాణి శ్రీను నాయక్, నల్లమోతు సాంబశివ రావు, తలకొల శ్రీధర్ రెడ్డి, వింజం శ్రీధర్, పిన్నబోయిన శ్రీనివాస్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు

చిట్యాల : ప్రముఖ స్వాతంత్ర సమరయోధుడు ,తెలంగాణ ఉద్యమ నాయకుల్లో ప్రముఖుడైన ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ 1969 లో జరిగిన తెలంగాణ ఉద్యమ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తన మంత్రి పదవిని సైతం త్యాగం చేసిన మహనీయుడని చిట్యాల మున్సిపల్ చైర్మెన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం తో పాటు పెదకాపర్తి గ్రామాలలో శుక్రవారం కొండా లక్ష్మణ్ బాపూజీ 109వ జయంతిని ఘనంగా జరుపుకున్నారు. పట్టణ కేంద్రంలో స్థానిక కనకదుర్గ దేవాలయం వద్ద భక్త మార్కండేయ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో మున్సిపల్‌చైర్మెన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, మాజీ సర్పంచ్ జిట్ట నగేష్ హాజరై ప్రసంగించారు. కొండా లక్ష్మణ్ బాపూజీ తెలంగాణ సాధన కోసం తన మంత్రి పదవిని సైతం తృణప్రాయంగా వదులుకొని జీవిత పర్యంతం ఏ పదవిని సైతం స్వీకరించకుండా తెలంగాణ కోసం నిబద్ధత కలిగిన నాయకుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మెన్ కూరెల్ల లింగస్వామి, కౌన్సిలర్ బెల్లి సత్తయ్య, మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ కాటం వెంకటేశం, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చేకూరి గణేష్ మాదిగ, మాజీ సర్పంచులు మర్రి జలంధర్ రెడ్డి, కందిమల్ల శశిపాల్ రెడ్డి ,భక్త మార్కండేయ సంఘం నాయకులు గంజి వెంకటేశం, జెల్ల సత్తయ్య, కూకుడాల గోవర్ధన్ ,మూడ వేణు, మిర్యాల ప్రకాష్ ,సంగిశెట్టి సదానందం, మిర్యాల యాదగిరి , జెల్ల మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

కట్టంగూర్ : ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 109 జయంతి సందర్భంగా శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి పి. జ్ఞాన ప్రకాష్ రావు, ఇంచార్జ్ ఎంపీఓ చింతమళ్ళ చలపతి, పంచాయతీ రాజ్ ఏఇ జమీల్ అహ్మద్ ,సీనియర్ అసిస్టెంట్ సులోచన ,ఏపీఎం కస్పరాజు సైదులు, టైపిస్ట్ వాణి,సీసీలు శంకర్, శ్రీధర్, వెంకన్న, మల్లీశ్వరి, కంప్యూటర్ ఆపరేటర్లు గోవిందు, లక్ష్మణ్, శేఖర్,ఇందిరా, శాంతి పాల్గొన్నారు.

మర్రిగూడ : తెలంగాణ ఉద్యమంలో తనదైన పాత్ర పోషించిన,స్వాతంత్ర సమరయోధులు,మాజీ మంత్రి కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలను శుక్రవారం మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు.ఎంపీడీవో జి.మున్నయ్య ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ సయ్యద్ యాకుబ్ సయ్యద్,కార్యాలయ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

నకిరేకల్ : నకిరేకల్ పట్టణ పద్మశాలి భవన్‌లో శుక్రవారం ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు మూడు దుడ్ల కృష్ణమూర్తి, ఉపాధ్యక్షులు సామల గౌరయ్య , చిట్టిపోలు శివలింగం, ప్రధాన కార్యదర్శి బోనగిరి యాదగిరి, సహాయ కార్యదర్శి గడ్డం ఉపేందర్, కోశాధికారి అలవాల నరేందర్, కార్యవర్గ సభ్యులు, రావిరాల మల్లయ్య , చిలుకూరి లక్ష్మీనరసయ్య, రాపోలు సుదర్శన్ పాల్గొన్నారు.

ధర్మకాంటను మూసేయండి

- పంచాయతీ కార్యదర్శికి రైతుల వినతి
- ఒక్కరైతుకు నష్టం జరిగినా సహించేది లేదు
- మాజీ ఎంపీటీసీ కొంపల్లి సైదులు



నవతెలంగాణ-నార్కట్‌పల్లి

మండల పరిధిలోని అమ్మనబోలు గ్రామంలో అరుణ ధర్మ కాంటాను మూసివేయాలని కోరుతూ ఆ గ్రామంలోని రైతులు శుక్రవారం పంచాయతీ కార్యదర్శి అలంధర్ రెడ్డికి వినతి పత్రాన్ని అందజేశారు.. గ్రామంలో అక్రమంగా ఏర్పాటు చేసిన అరుణ, ధర్మకాంటాను సంబంధిత అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని వారు కోరారు. గతేడాది రైతుల వద్ద వరి ధాన్యం, పత్తి కొనుగోలు చేస్తానని నమ్మబలికి తప్పుడు తూకం వేసి, రైతులను మోసం చేశాడని, ఈ విషయంపై పోలీసులు సంబంధిత అధికారులు కట్టడి చేసేందుకు చర్యలు కూడా తీసుకున్నట్లు పేర్కొన్నారు. తిరిగి ఈ సంవత్సరం గ్రామపంచాయతీ , సంబంధిత శాఖ అధికారుల నుంచి ఎలాంటి అనుమతులు పొందకుండా పత్తి, వరి ధాన్యం కొనుగోలు ప్రారంభించారని వెంటనే అతనిపై చర్యలు తీసుకొని ఆ ధర్మ కాంటాను మూసివేయాలని కోరారు.

ఒక్కరైతుకు నష్టం జరిగినా సహించేది లేదు
మాజీ ఎంపీటీసీ కొంపల్లి సైదులు

ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమంగా ఏర్పాటు చేస్తున్న ధర్మకాంటా తో ఏ ఒక్క రైతుకు అన్యాయం జరిగినా సహించేది లేదు. ప్రభుత్వ అనుమతులు లేకుండా ఏర్పాటు చేసిన కాంటాను సీజ్ అధికారులు వెంటనే స్పందించి సీజు చేయాలి.



అల్యూమినియం ఫ్యాక్టరీ వద్దంటూ గ్రామస్తుల నిరసన

- ఎమ్మెల్యే బాలునాయక్‌ను అడ్డుకుంటున్న గ్రామస్తులు

నవతెలంగాణ-చింతపల్లి



మండలంలోని కుర్మేడ్ గ్రామంలో అల్యూమినియం ఫ్యాక్టరీని వద్దంటూ గురువారం రాత్రి కుర్మేడ్‌కు వచ్చిన ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ కు గ్రామస్తులు నిరసన తెలిపారు. గ్రామానికి సమీపంలోని స్టీల్ ఫ్యాక్టరీ ప్రారంభానికి గురువారం రాత్రి వెళ్తుండగా మధ్యలోనే గ్రామస్తులు ఎమ్మెల్యే కాన్వాయిని అడ్డుకున్నారు. ఈ ఫ్యాక్టరీ గ్రామానికి సమీపంలో ఉండడంతో ఫ్యాక్టరీ నుండి వెలువడే విషవాయువుల వల్ల ప్రజలు అనారోగ్యం పాడిన పడే ప్రమాదం ఉందని ఎమ్మెల్యేకు విన్నవించుకున్నారు. .గ్రామానికి చెడు జరుగుతుందంటే అలాంటి వాటికి ఉపేక్షించే లేదు లేదని ఎమ్మెల్యే అన్నారు. దీంతో చేసేదేమీలేక ఎమ్మెల్యే వెనుదిరిగి వెళ్లిపోయారు. తప్పకుండా దీనిపై విచారణ చేసి ప్రజలకు న్యాయం చేకూరుస్తానని అన్నారు. దీంతో ప్రజలు వెనుదిరిగారు.

మహిళల పట్ల వివక్ష

నవతెలంగాణ-వేములపల్లి



ఆధునికయుగంలో మహిళలు వివక్షకు గురవుతున్నారని ఐద్వా జిల్లా సహాయ కార్యదర్శి పాదురు గోవర్ధన శశిధర్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని బుగ్గ బావి గూడెంలో ఆ సంఘం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలపై అఘాయిత్యాలు జరుగుతుంటే పాలకులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్నారు. చట్టాలు ఎన్ని చేసినా అమలు చేయడంలో విఫలమవుతున్నారన్నారు. అనంతరం ఐద్వా నూతన కమిటీని ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షురాలుగా అలుగుబెల్లి మంజుల, అధ్యక్షురాలుగా మోదుగు సావిత్రమ్మ, కార్యదర్శిగా అనిరెడ్డి మాధవి, ఉపాధ్యక్షులుగా పుట్ట శైలజ, సహాయ కార్యదర్శిగా రెడ్డబోయిన దేవి, కోశాధికారిగా నాగలక్ష్మి, సభ్యులుగా మోదుగ అఖిల, రొండి స్వప్న, అచ్చమ్మ ,నాగమ్మ ,స్వప్న మంగమ్మ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మెదరమెట్ల వెంకటేశ్వరావు



నవతెలంగాణ-చిలుకూరు

ప్రతి సీపీఐ(ఎం) కార్యకర్త గ్రామాలలో పార్టీని బలోపేతం చేసే విధంగా కృషి చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మెదరమెట్ల వెంకటేశ్వరావు అన్నారు. శుక్రవారం మండలంలోని కొండాపురం గ్రామంలో శాఖ కార్యదర్శిని ఎన్నిక చేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. చిలుకూరు మండల వ్యాప్తంగా ఎన్నిక చేసిన శాఖ కార్యదర్శిలు నిరంతరం ప్రజల పక్షాన పోరాడుతూ పార్టీని బలోపేతం చేయాలని పలు రకాల సూచనలు చేశారు. అనంతరం కొండాపురం సీపీఐ(ఎం) కార్యదర్శిగా భాష్యం లింగమల్లయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు జై నరసింహ రావు, మండల కార్యదర్శి నాగాటి రాములు, సీనియర్ నాయకులు మేనేపల్లి వెంకటేశ్వరరావు కొండాపురం గ్రామ మాజీ ఉపసర్పంచి యాదాల వీరస్వామి పాల్గొన్నారు.

పర్యాటక క్విజ్ గెలిచిన తేజ విద్యాలయ విద్యార్థులు



నవతెలంగాణ-కోదాడరూరల్

జిల్లాలోని ప్రాథమిక ఉన్నత పాఠశాలలో పాఠశాల స్థాయిలో నిర్వహించిన క్విజ్ పోటీలలో పట్టణానికి చెందిన తేజ విద్యాలయ విద్యార్థులు సత్తా చాటారు అని ప్రిన్సిపాల్ రమ సోమిరెడ్డి శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా పర్యాటక ప్రదేశాలను సందర్శించడం ద్వారా మానసిక ప్రశాంతత, శాంతిని పొందవచ్చు అనే నేపథ్యంలో నిర్వహించిన పోటీలను జిల్లా కలెక్టరేట్ నందు బహుమతులు ప్రధానం కార్యక్రమం నిర్వహించారు. జిల్లా స్థాయి పర్యాటక ప్రాంతాల క్విజ్ లో తేజ విద్యాలయ విద్యార్థులు అన్నపురెడ్డి హరిహర కుమార్ రెడ్డి (9 తరగతి), నోముల సృజన్ గుప్త (9 తరగతి) మరియు నితీష్ రాజ్ (8 తరగతి) ల జట్టు ప్రథమ స్థానం సాధించారు. విజేతలైన విద్యార్థులు జిల్లా విద్యాశాఖాధికారి అశోక్ సమక్షంలో జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ చేతుల మీదుగా జ్ఞాపిక ను అందించారు.

జిల్లా కేంద్రంలో హైడ్రా ప్రకంపనలు

- సద్దుల చెర్వు పరిధిలో అధికారుల సర్వే
- ప్రజల్లో భయాందోళనలు
- ఆక్రమణదారుల గుండెల్లో గుబులు
- సర్వే అధికారులను నిలదీసిన ప్రజలు
- భయాందోళనలలో పుల్లారెడ్డి, నల్ల చెర్వు ప్రాంత వాసులు
- పరిష్కార మార్గాలు వెతకాలి....ధర్మార్జున్
- కూల్చాలని ఆర్డర్ రాలేదు....అధికారులు



నవతెలంగాణ-సూర్యాపేట

పట్టణంలో గత రెండు మూడు రోజుల నుంచి అధికారులు సద్దుల చెర్వు పరిధిలో సర్వే చేస్తుండడంతో జిల్లా కేంద్రంలో హైడ్రా ప్రకంపనలు మొదలయ్యాయి.చెరువుకు సంబంధించిన ఎఫ్.టి.ఎల్ (ఫుల్ ట్యాంక్ లెవెల్), బఫర్ జోన్ పరిధిలో ఉన్న నిర్మాణాలను గుర్తించేందుకు చేపట్టిన అధికారుల సర్వే స్థానిక ప్రజలు, ప్రధానంగా ఆక్రమణదారుల గుండెల్లో గుబులు సృష్టిస్తోంది. అధికారుల దూకుడుతో ప్రజల్లో భయాందోళనలు పెరుగుతున్నాయి.జిల్లాలో ఆక్రమణకు గురైన భూములను సమగ్ర సర్వే చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ అధికారులను ఆదేశించడంతో మున్సిపల్, రెవెన్యూ, ఇరిగేషన్ శాఖల అధికారులు పట్టణ కేంద్రంలోని సద్దుల చెర్వు పరిధిలో ఉన్న ప్రాంతాల్లో సర్వే కు పూనుకున్నారు.వరుసగా మూడు రోజుల నుంచి అధికారులు సద్దుల చెర్వు పరిధిలో నిర్మాణాల పై నిర్వహిస్తున్న సర్వే జిల్లాలో కలకలం రేపుతుంది.దీంతో ఆ ప్రాంత ప్రజల్లో భయాందోళనలు నెలకొనగా ఆక్రమణదారుల్లో మాత్రం తీవ్ర గుబులు రేకెత్తిస్తోంది.

ప్రధానంగా నడిబొడ్డున 247 సర్వే నెంబర్ లో సద్దుల చెరువు 268 ఎకరాల్లో విస్తరించి ఉంది.ప్రస్తుతం ఈ చెర్వు ఆక్రమణలతో భారీగా కుదించుకు పోయింది. అదేవిధంగా సర్వే నెంబర్లు 244, 245, 246, 248, 254, 256, 257, 258, 264, 266, 267, 800, 787, 788, 789, 790, 795, 796 వీటితో పాటు మరి కొన్ని సర్వే నెంబర్లలో సద్దుల చెరువు ఎఫ్టీఎల్, బఫర్ జోన్లు ఉన్నాయి. వీటి పరిధిలోనే నిర్మాణాలు ఉన్నట్లు అధికారులు చెబుతున్నారు.వీటికి అనుకోని 13, 14, 28, 29, 30, 41, 42, 43 వార్డులలోని ప్రజలు నివాసాలను ఏర్పాటు చేసుకున్నారు. ఎక్కువభాగం 43, 30, 42 వార్డుల్లోని ఎఫ్టీఎల్ పరిధిలో నిర్మాణాలు ఉన్నట్లు అధికారులు తెలిపారు. సుమారు 1500 ఇళ్ల వరకు ఉంటాయని అధికారులు చెబుతున్నారు. హైటెక్ బస్టాండ్, నెహ్రూనగర్, మందుల బజార్, శ్రీశ్రీనగర్, ఇందిరానగర్, మానసనగర్, ఏపీ ఎస్మేవ్, హైటెక్ బస్టాండ్, జేజేనగర్, చాకలిబజార్, నిర్మల ఆసుపత్రి వెనుక భాగం, తాళ్లగడ్డ, జనగాం రోడ్డు వైపు చెరువు చుట్టూ అక్రమ నిర్మాణాలు ఉన్నాయి.ప్రధానంగా సద్దుల చెర్వు వద్ద హైటెక్ బస్టాండ్ నుండి నెహ్రూ నగర్,నిర్మల హాస్పిటల్ వెనుక భాగంలో, జయ స్కూల్,మున్సిపల్ ఫిల్టర్ బెడ్,పాత ఈద్గా వెనుక ప్రాంతాల్లో సర్వేలో భాగంగా అధికారులు ఇంటింటి తనిఖీలు నిర్వహిస్తూ, ఎఫ్టిఎల్ (ఫుల్ ట్యాంక్ లెవెల్) బఫర్ జోన్ పరిధిలోని నిర్మాణాలను గుర్తిస్తున్నారు.ఈ క్రమంలో నెహ్రూ నగర్ ,మందులబజార్, ఇందిరాన గర్ ప్రాంతాల్లో అధికారులు పర్యటించి వివరాలు సే రణలో ఉండగా స్థానికులు అడ్డుకున్నారు.

సర్వేతో ప్రజలు, ఆక్రమణదారుల్లో భయం

సద్దుల చెర్వు వద్ద హైటెక్ బస్టాండ్ నుండి నెహ్రూ నగర్,నిర్మల హాస్పిటల్ వెనుక భాగంలో,జయ స్కూల్,మున్సిపల్ ఫిల్టర్ బెడ్,పాత ఈద్గా వెనుక ప్రాంతాల్లో సర్వేలో భాగంగా అధికారులు ఇంటింటి తనిఖీలు నిర్వహిస్తూ, ఎఫ్టిఎల్, బఫర్ జోన్ పరిధిలోని నిర్మాణాలను గుర్తిస్తు మార్కింగ్ లు వేస్తున్నారు. ఈ తనిఖీల ఫలితంగా, ఇప్పటికే కొంతమంది ప్రజలు తమ భవిష్యత్తుపై ఆందోళన చెందుతున్నారు. 50ఏండ్ల క్రితం నిర్మించిన భవనాలు ,నివాసాలు కూల్చివేస్తారన్న భయం స్థానిక ప్రజలను వదిలిపెట్టడం లేదు.కొందరు తమ భవనాలు కూల్చివేయబడితే, తమ జీవనాధారం కోల్పోతామన్న భయంతో ఉన్నారు. సర్వే నేపథ్యంలో ప్రజల్లో భయభ్రాంతులు నెలకొన్నాయి. 'మా ఇల్లు కూల్చుతారా?' అన్న భయంతో ఎన్నో కుటుంబాలు ఆందోళన చెందుతున్నాయి.కొన్ని సంవత్సరాల క్రితం నిర్మించిన ఈ భవనాలు ఇప్పుడు సర్వే నిర్వహించడం పై వారు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. 'మా దశాబ్దాల పొదుపు ఈ భవనాల్లో పెట్టాము, ఇప్పుడు వాటిని తీసేస్తే, మాకు ఏం మిగులుతుందని వారు ప్రశ్నిస్తున్నారు. సూచికలు పెడుతున్న అధికారులు, సిబ్బంది వద్దకు అక్కడి ప్రజలు ఒక్కసారి గుంపులుగా చేరి వారిని వెళ్లి నిలదీశారు. గత కొన్ని సంవత్సరాల నుంచి మేము ఇక్కడే నివసిస్తుంటే ఇన్ని రోజులు లేని ఇబ్బంది ఇప్పుడు ఎందుకు వస్తుందని, తమ ఇళ్ళను కూలిస్తే ఎలా బతకాలి' అని కంటతడి పెడుతూ మీడియా ముందు ఆవేదన వ్యక్తం చేశారు . పట్టా కాగితాలు ఉన్నాయని ఎందుకు సర్వే చేస్తున్నారని వారు అధికారులపై శివాలెత్తారు. ఇప్పుడా భవనాలపై తీసుకునే చర్యలు వారి భవిష్యత్తుపై అనిశ్చితి తెస్తున్నాయి. ముఖ్యంగా ఆర్థిక స్తోమతలేని పేద కుటుంబాలు, తమ ఇళ్ల గల్లంతవుతాయన్న భయంతో ఉన్నారు.

చెరువుల పరిరక్షణ పేరుతో చేపట్టిన ఈ సర్వే ప్రక్రియలో, అక్రమంగా స్థలాలను ఆక్రమించి నిర్మాణాలు చేసిన వారిలో గుబులు నెలకొంది. తమ భవనాలు గుర్తింపబడితే, వాటిపై చట్టపరమైన చర్యలు తప్పవని వారు ఆందోళన చెందుతున్నారు. సర్వే ప్రక్రియ కఠినంగా కొనసాగుతుండటంతో, ఆక్రమణదారులు తమ భవనాలపై ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందేమోనన్న అనుమానంలో ఉన్నారు.

ఎఫ్టిఎల్ ,బఫర్ జోన్

ఎఫ్టిఎల్ పరిధి అనేది చెరువుల నీటి నిల్వ పరిమాణానికి సంబంధించిన అంశం. ఈ ప్రాంతంలో నిర్మాణాలు చేయడం చట్టబద్ధంగా నిషేధం.ఎందుకంటే చెరువుల నీటి స్థాయి పెరిగినప్పుడు నీరు ఈ పరిధిలో చేరే ప్రమాదం ఉంటుంది.ఎఫ్టిఎల్ అనేది జలాశయం లేదా చెరువు గరిష్ట నీటి నిల్వ స్థాయి, దీనికి సమీపంగా నిర్మాణాలు చేయడం ప్రమాదకరమని అధికారులు చెబుతున్నారు. ఎందుకంటే ఇది జలాశయాన్ని ,పరిసర ప్రాంతాలను కలుషితం చేస్తుంది.అలాగే వరద ప్రమాదం పెరుగుతుంది.అదేవిధంగా బఫర్ జోన్ అనేది చెరువుల పరిసర ప్రాంతంగా పరిగణిస్తారు.ఈ ప్రాంతంలోనూ నిర్మాణాలు చెరువుల పరిరక్షణకు హానికరంగా మారవచ్చనేది అధికారులు చెబుతున్నారు. సర్వేలో అధికారులు ప్రతి ఇంటిని, నిర్మాణాన్ని తనిఖీ చేసి, ఆ ప్రాంతంలో ఎఫ్టిఎల్, బఫర్ జోన్ పరిధిలో ఉన్నదేమో ఆరా తీస్తున్నారు.అదేవిధంగా ఇంటింటికి తిరుగుతూ మార్కింగ్ లు వేస్తున్నారు. చెర్వు కట్ట నుండి ఎఫ్టిఎల్ ,బఫర్ జోన్ లుగా లెక్కలు కడుతూ ఆయా ప్రాంతాల్లో పరిధిని బట్టి వంద మీటర్ల నుండి 200 మీటర్ల వరకు కొలతలు వేస్తున్నారు.ఈ క్రమంలో పట్టా భూముల పై ఆరా తీస్తున్నారు.

కూల్చాలని ఆర్డర్ రాలేదు....అధికారులు

ప్రస్తుతం అధికారులు అక్రమ నిర్మాణాలపై వివరాలు సేకరిస్తున్నారు.సద్దుల చెరువుకు సంబంధించిన ఎఫ్టిఎల్ (ఫుల్ ట్యాంక్ లెవెల్), బఫర్ జోన్ పరిధిలో ఉన్న నిర్మాణాలను గుర్తించేందుకు సర్వే చేపట్టడం జరిగిందని కూల్చివేయాలనే ఆర్డర్ తమకు రాలేదని అధికారులు చెబుతున్నారు. ఇప్పటికే ఇక్కడ 60 శాతానికి పైగా సర్వే అయిందని పేర్కొంటున్నారు.నివేదికలు సిద్ధం చేసి, తదుపరి రీపోర్ట్ ను కలెక్టర్ కు అందజేస్తామని ఆర్డీవో వేణు మాధవ్ స్పష్టం చేశారు.ఈ నేపథ్యంలో జిల్లా అధికారులు అక్రమంగా నిర్మించిన భవనాలు లేదా ఇతర నిర్మాణాలపై కఠిన చర్యలు తీసుకుంటారా లేదా అనేది సస్పెన్స్‌గా ఉంది.

అభివృద్ధి ఆకాంక్షలను నెరవేర్చిన ప్రజాసేవ పారాయణుడు కొండా లక్ష్మణ్ బాపూజీ

- కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్



నవతెలంగాణ సూర్యాపేట కలెక్టరేట్

తెలంగాణ ప్రజల అభివృద్ధి ఆకాంక్షలను నెరవేర్చిన ప్రజాసేవ పారాయణుడు కొండా లక్ష్మణ్ బాపూజీ అని జిల్లా కలెక్టర్ తేజాస్ నంద్ లాల్ పవార్ అన్నారు.శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరం నందు కొండా లక్ష్మణ్ బాపూజీ 109 వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కొండా లక్ష్మణ్ బాపూజీ తెలంగాణ ప్రజల అభివృద్ధి కొరకు, ఆశయాల కోసం ఎంతో కృషి చేశారని, తెలంగాణ వెనుకబాటుతనాన్ని రూపుమాపడానికి దిశ, నిర్దేశం చేశారని, ప్రజల మౌలిక సౌకర్యాలు, ఆర్థికంగా బలపడాలని ఎన్నో పోరాటాలు చేశారని పోరాటాల వలన తెలంగాణ గతంలో ఎలాగ ఉందో, ప్రస్తుతం తెలంగాణ ఎలా ఉందో తెలుసుకోవాలని అన్నారు. విద్యార్థులు తెలంగాణ చరిత్ర, పోరాటాలు, త్యాగాలు గురించి తెలుసుకోవాలని ఈ సందర్భంగా కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో వెనుకబడిన తరగతుల సంక్షేమ సంఘం నాయకులు మాట్లాడుతూ కొండా లక్ష్మణ్ బాపూజీ చేసిన సేవలను, కృషిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి అనసూర్య, జిల్లా షెడ్యూల్ కులాల సంక్షేమ అధికారి లత, కలెక్టరేట్ సూపరిడెంట్ పద్మారావు, బి.సి జిల్లా అధ్యక్షుడు చల్లమల్ల నరసింహ, బీసీ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ వసంత సత్యనారాయణ, సూర్యాపేట మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ జుట్టుకొండ సత్యనారాయణ, ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షులు తప్పట్ల శ్రీరాములు, పెరిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు సముద్రాల రాంబాబు, మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు గోగుల రమేష్, గండూరి రమేష్, బీసీ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు పాశం అనంతరావు, మాల మహానాడు అధ్యక్షులు తల్లమల్ల హుసేన్, బీసీ ఉద్యోగ సంఘం నాయకులు బెల్లంకొండ రామ్మూర్తి, టీఎన్జీవో జిల్లా సెక్రటరీ దున్న శ్యామ్, టీఎన్జీవో జిల్లా కార్యదర్శి బట్టు గోపి, జిల్లా అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

నేరేడుచర్ల : కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా మండలకేంద్రంలో పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో హుజూర్‌నగర్ నియోజకవర్గం అధ్యక్షులు గుర్రం మార్కండేయ, జిల్లా ఉపాధ్యక్షులు ముషం నరసింహ, చెరుకుపల్లి నరసింహా, నక్క శ్రీనివాస్, పాపాని జగన్నాథం , చిలువేరు సోమశేఖర్, గూడూరు చంద్రయ్య, బాలేన కృష్ణ, రెబ్బ రమేష్, నక్క రాంబాబు, ఏలే శివ, చిట్యాల మధు, ఎర్ర మాద శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

తిరుమలగిరి : మున్సిపల్ కార్యాలయంలో శుక్రవారం ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ శాగంటి అనసూయ రాములు లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ తెలంగాణ నిజాం పాలనకు వ్యతిరేకంగా పోరాడిన నాయకుడు కొండా లక్ష్మణ్ బాపూజీ అని వారిని గుర్తు చేసుకోవడం ఆదర్శనీయం అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ మామిడి బుచ్చిబాబు,కౌన్సిలర్లు, ప్రజా ప్రతినిధులు, వార్డు ఆఫీసర్లు, బిల్ కలెక్టర్లు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కోదాడటౌన్: కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయాల సాధన కొరకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోదాడ మున్సిపల్ చైర్‌పర్సన్ సామినేని ప్రమీల అన్నారు. శుక్రవారం కోదాడ పట్టణంలో పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో బాపూజీ 109వ జయంతి సందర్భంగా ఆయన ఫ్లెక్సీకి నివాళులు అర్పించారు. అనంతరం ప్రధాన రహదారి డివైడర్ల మధ్యలో కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధుడిగా, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తొలి దశ, మలిదశ ఉద్యమకారుడిగా బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం నిరంతరం కృషి చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఈదుల కృష్ణయ్య, బొలిశెట్టి కృష్ణయ్య, పద్మశాలి సేవా సంఘం కోదాడ పట్టణ అధ్యక్షులు గోలి నాగరాజు, కోదాడ నియోజకవర్గ అధ్యక్షులు కొంగర నరసింహారావు, రాష్ట్ర సహాయక కార్యదర్శి సంగిశెట్టి గోపాల్, సూర్యాపేట జిల్లా ఉపాధ్యక్షులు నక్క చంద్రం, పిండిప్రోలు శ్రీనివాస్, సిట్టిప్రోలు గిరిప్రసాద్, ఎలగందుల శ్రీను, దేవరశెట్టి సైదులు, వేణు, గొర్రె రాజేష్, దేవరశెట్టి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ కోదాడ పట్టణ అధ్యక్షులు షేక్ నయీమ్ ఆధ్వర్యంలో..కోదాడ పట్టణంలో కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుడు, తొలి దశ,మలిదశ ఉద్యమకారుడు ప్రత్యేక తెలంగాణ కోసం నిరంతరం తపించి సర్వస్వం ధారబోసిన త్యాగశీలి కొండా లక్ష్మణ్ బాపూజీ అని అన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ అధ్యక్షుడు ఎండీ ఇమ్రాన్, పిట్టల భాగ్యమ్మసుంకర అభిధర్ నాయుడు, సంగిశెట్టి గోపాల్, కాసాని మల్లయ్య, చలిగంటి వెంకట్, గొర్రె రాజేష్, వీరబాబు పాల్గొన్నారు.

మఠంపల్లి: మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం కొండా లక్ష్మణ్ బాపూజ జయంతిని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా చిత్రపటానికి పూలమాల వేసిన అరచారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బాణాల శ్రీనివాస్, సీనియర్ అసిస్టెంట్ నాగలక్ష్మి, ఏపీఓ ఉమా,సందీప్,ప్రవీణ్, నాగరాజు, మట్టమ్మ రాంబాబు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

చిలుకూరు: కొండా లక్ష్మణ్ బాపూజీ ఎంతోమందికి స్ఫూర్తిదాయకమని గ్రంథాలయ అధికారి ఎడవల్లి సర్వయ్య అన్నారు. కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ డైరెక్టర్ పిల్లుట్ల కృష్ణయ్య సిబ్బంది శివ పాఠకులు పాల్గొన్నారు.

కోదాడరూరల్: పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయంలో కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు ఎంపీడీవో రామచంద్రరావు ఆధ్వర్యంలో ఘనంగా శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ పాండురంగన్న పాల్గొన్నారు.

హుజూర్‌నగర్ : కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలను ఐఎన్టీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఎరగాని నాగన్న గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రదేశ్ కమిటీ నాయకులు సిహెచ్ కిషన్ మాజీ జెడ్పిటిసి గళ్ళ వెంకటేశ్వర్లు ఐఎన్టియుసి హుజూర్నగర్ మండల అధ్యక్షుడు మేళ్లచెరువు ముక్కంటి మాజీ ఎంపీటీసీ చెంతిరియాల నాగయ్య మీసాల శరత్ బాబు మంద వెంకటేశ్వర్లు తెలంగాణ వర్కింగ్ ప్రెసిడెంట్ చింతాబాబు పాల్గొన్నారు.

ఓపెన్ బ్లాస్టింగ్‌తో భయాందోళన

నవతెలంగాణ-మఠంపల్లి



మండలంలోని రఘునాథపాలెం, గుండ్లపల్లి గ్రామాల మార్గమధ్యంలో లలిత సిమెంట్ కర్మాగారం సమీపంలో ప్రభుత్వ భూమిలో ఓపెన్ బ్లాస్టింగ్ జరుగుతుందని, బ్లాస్టింగ్‌తో గ్రామంలో ఇబ్బం దులు జరుగుతున్నాయని గ్రామస్తులు పలువురు ఆరోపిస్తున్నారు. నిబంధనలు పాటించకుండా ప్రతిరోజు ఓపెన్ బ్లాస్టింగ్ చేయడంతో ఇండ్లలోని గోడలకు పగుళ్లు వస్తున్నాయని, ఇంట్లో ఉన్న సామాన్లు క్రిందపడుతున్నాయన్నారు. బ్లాస్టింగ్ సమయంలో ప్రజలు భయభ్రాంతులకు గురి అయ్యితున్నారనీ. ఆపరిదిలోని పంట పొలాల్లో పనులు చేయాలన్న రైతులు, కూలీలు భయపడుతున్నామని పలురువాపోతున్నారు.మైనింగ్ కు అనుమతులు లేవని వెంటనే విచారణ చేసి బ్లాస్టింగ్ నిలుపుదల చేయాలని కోరుతున్నారు.

కష్టజీవులకు అండగా ఎర్రజెండా

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొలిశెట్టి యాదగిరి రావు



నవతెలంగాణ-నూతనకల్

నిత్యం ప్రజా సమస్యలపై పోరాడుతూ కష్టజీవులకు అండగా ఉండేది ఎర్ర జెండానేనని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని వెంకేపల్లి గ్రామంలో ఆ పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఉపసర్పంచ్ తొనుకునూరి ఉప్పలయ్య అధ్యక్షతన నిర్వహించిన గ్రామ శాఖ మహాసభలో ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అనుసరించి కార్పొరేట్ అనుకూల రైతు వ్యతిరేక విధానాలను, ప్రజాస్వామ్యంను అపహాస్యం చేసే విధానాలను తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు,, రాష్ట్ర ప్రభుత్వం గత ఎన్నికల ముందు ఇచ్చినా హామీలో భాగంగా రైతులకు రెండు లక్షల రుణమాఫీ ని వెంటనే చేయాలని ఇందిరమ్మ ఇళ్ళను అర్హులైన అందరికీ ఇవ్వాలని, ఆరు గ్యారెంటీ పథకాలను వెంటనే అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.. అనంతరం నూతన గ్రామ శాఖ కార్యదర్శిగా చూడి మధుసూదన్ రెడ్డిని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి కందాల శంకర్ రెడ్డి నాయకులు బత్తుల జనార్ధన్ ,దూదిగాం శ్రీరగం, దూదిగాం వెంకటయ్య ,పాల్వాయ్ గోపాల్, పిట్టల విరాస్వామి, దూదిగామ్ మల్లయ్య దాసరి జయమ్మ మర్రి రామాస్వామి తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

నూతనకల్ : ఈ నెల 30 న తిరుమలగిరి మండల కేంద్రంలో జరిగే పీడీఎస్‌యూ అర్ధశతాబ్ది ఉత్సవ డివిజన్ సభ జయప్రదం చేయాలని ఆ సంఘ డివిజన్ కార్యదర్శి ప్రమర్తి భరత్ పిలుపునిచ్చారు శుక్రవారం మండల కేంద్రంలో సభకు సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఆ విద్యార్థి సంఘ నాయకులు అనిల్, శివ, సాయి, మని, రమేష్, రాజ్, తదితరులు పాల్గొన్నారు.

చిలుకూరు: మండలంలోని బేతవోలు గ్రామంలో శుక్రవారం శ్రీ కోదండరామస్వామి దేవాలయ కమిటీ ఎన్నిక చేశారు. ఈ సందర్భంగా నూతన చైర్మన్‌గా ఎన్నుకున్న పెండ్యాల వీరస్వామి మాట్లాడారు. దేవాలయంలో నిత్యం దీపారాధనలకు కొదవ లేకుండా చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ వట్టికూటి నాగయ్య మండల కాంగ్రెస్ నాయకులు ముసుగుల వీరారెడ్డి అనాబత్తుల వేణు శ్రీనివాసు ఎర్రమల్ల వెంకటేశ్వర్లు గుడి పూజారులు తదితరులు పాల్గొన్నారు.

చింతలపాలెం : మండల నూతన విద్యాధికారిగా శుక్రవారం నారపరాజు శ్రీనివాస్ అదనపు బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం చింతలపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా బాధ్యత వహిస్తున్నారని అన్నారు. అదనంగా మండల విద్యాధికారిగా బాధ్యతలు చేపట్టారని, ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు, ప్రయివేటు పాఠశాలల యాజమాన్యాలు సహకరించాలని కోరారు. అనంతరం ఆయనకు పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఉన్నారు.

హుజూర్‌నగర్ : సివిల్ కేసులో బాధితుడికి సకాలంలో పరిహారం ప్రభుత్వం చెల్లించకపోవడంతో శుక్రవారం సీనియర్ సివిల్ జడ్జి జట్టా శ్యాంకుమార్ ఆదేశాల మేరకు తహసిల్దార్ కార్యాలయంలో 100 గజాల స్థలం బహిరంగ వేలం ద్వారా విక్రయించడానికి కోర్టు ఫీల్డ్ అసిస్టెంట్ బానోతు అచ్చాలు ప్రదేశాన్ని పరిశీలించి కొలతలు హద్దులు నిర్ణయించారు. న్యాయస్థానానికి ఫీల్డ్ అసిస్టెంట్ నివేదిక అందించిన అనంతరం తహసిల్దార్ కార్యాలయంలో స్థలంలో కోర్టు బహిరంగ వేలం ద్వారా విక్రయించటానికి న్యాయమూర్తి ఆదేశాలు జారీ చేయనున్నారు.

చిలుకూరు: బేతవోల్ సహకార సంఘాన్ని రైతులు కమిటీ సభ్యులు ప్రతి ఒక్కరు బలోపేతం చేయాలని సహకార సంఘం చైర్మెన్ బజ్జూరి రవీందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని బేతవోలు సహకార సంఘంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశానికి ముందు సీఈవో బత్తిని కన్నయ్య సంఘం యొక్క లావాదేవీలను రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు బజ్జూరి సత్యనారాయణ రెడ్డి తాళ్లూరి ప్రసాదు పండ్ల శ్రీనివాస్ గౌడ్ చందా శ్రీనివాస్ నువ్వునావత్ సోక్ల మద్ది సుదర్శన్ రెడ్డి అనంతు ప్రమీల సా రెడ్డి శ్రీనివాసరెడ్డి కాంపాటి గంగయ్య సంఘ సిబ్బంది సయ్యద్ భాష ఎస్డి నజీర్ ఎండి వజీద్ అలీ నాగరాజు, విజయ్, శ్రీను భాను పాల్గొన్నారు.

కుల గణన చేపట్టి స్థానిక సంస్థ ఎన్నికలు నిర్వహించాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు



నవతెలంగాణ-మోతే

కులకనున్న చేపట్టి స్థానిక సంస్థ ఎన్నికలు నిర్వహించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు ప్రభుత్వం డిమాండ్ చేశారు. శుక్రవారం మండల పరిధిలోని తుమ్మలపల్లి గ్రామంలో పార్టీ గ్రామ శాఖ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కుల గణన చేపట్టి రిజర్వేషన్లను వెంటనే అమలు చేయాలని కోరారు .స్థానిక సంస్థల ఎన్నికలు ముగిసి నెలలు గడుస్తునా నేటికీ ఎన్నికలు నిర్వహించకపోవడం మూలంగా గ్రామాల్లో ఎక్కడి సమస్యలు అక్కడనే పేరుకుపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి ఇంట్లో జ్వర పీడితులు ఉన్నారని వైద్య ఆరోగ్యశాఖ వైద్యం అందించడంలో అధికారులు విఫలమయ్యారన్నారు. అనంతరం పలు కుటుంబాలు సీపీఐ(ఎం) చేరాయి. వారికి ఆయన కండగప్పి పార్టీలోనికి ఆహ్వానించారు. ఈ సందర్భంగా గ్రామ కార్యదర్శిగా బుడిగపిచ్చేను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎలిగే వెంకట్ రెడ్డి ,బాణాల ఉపేందర్ చారి ,వనబోతు వెంకటరెడ్డి ,బాణాల బ్రహ్మచారి, ఎర్రంశెట్టి భాగ్యమ్మ , భరత్, ఆది కేశవరెడ్డి ,దేవర వెంకటరెడ్డి ,ఎన్.లింగయ్య పాల్గొన్నారు.

విద్యారంగ సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలం

- ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ధనియాకుల శ్రీకాంత్ వర్మ, బానోతు వినోద్ కుమార్
- విద్యార్థి మహాగర్జనకు తరలిన విద్యార్థులు



నవతెలంగాణ-సూర్యాపేట

విద్యారంగ సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలం అయ్యిందని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ధనియాకుల శ్రీకాంత్ వర్మ, బానోతు వినోద్ కుమార్ అన్నారు. ఆ సంఘం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు శుక్రవారం స్థానిక ఎంవిఎన్ భవన్ నుండి తరలిన విద్యార్థి మహాగర్జన చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని వారు ప్రారంభించి మాట్లాడారు.గత ప్రభుత్వం మాదిరిగానే ఈ ప్రభుత్వం కూడా విద్యా వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని విమర్శించారు. గత ఆరున్నర సంవత్సరాలుగా విద్యార్థులకు అందజేయాల్సిన ఉపకార వేతనాలు 8200 కోట్లు ప్రభుత్వం విడుదల చేయలేదన్నారు. సంక్షేమ వసతి గృహాల మెస్ కాస్మోటిక్ చార్జీలు సుమారు 4000 కోట్లు రూపాయలు పెండింగ్లో ఉన్నాయని పేర్కొన్నారు.పెరుగుతున్న నిత్యవసర ధరల కు అనుగుణంగా మెస్ కాస్మోటిక్ చార్జీలను పెంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా నాయకులు అక్కినపల్లి వినయ్, సంతోష్, గౌతమ్,భరత్, లోకేష్, నాగరాజు, శ్రవణ్, మధు, కరుణాకర్, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

పేదలకు పునరావాసం కల్పించిన తర్వాతే ఇండ్లు కూలగొట్టాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు



నవతెలంగాణ-పెన్‌పహాడ్

హైడ్రా పేరుతో నిరుపేదల ఇళ్ళు కూల్చే ముందు వారికి ముందుగా పక్కా ఇళ్లు నిర్మించి పునరావాసం కల్పించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని కోరారు. మండల పరిధిలోని అనాజీపురం, దోసపహాడ్ గ్రామాల్లో శుక్రవారం నిర్వహించిన సీపీఐ(ఎం) మహాసభలో పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ స్థలాలను, చెరువు స్థలాలను, నాళాలను అక్రమంగా ఆక్రమించిన పెద్దల భవనాలను కూల్చి వేయడం తప్పు కాదని, అదే సందర్భంలో రాష్ట్ర వ్యాపితంగా మున్సిపల్ పరిధిలో ఉన్న అక్రమ ఆస్తుల పేరుతో ఇండ్లకు మార్క్ పెట్టి నోటీసులు ఇవ్వడం వల్ల నిరుపేదలు భయభ్రాంతులకు గురైతున్నారనీ, ఇప్పటికే సూర్యాపేట పట్టణంలో 16 వందల ఇండ్లకు మార్క్ పెట్టారని ఏండ్ల తరబడి ఇంటి నిర్మాణం చేసుకొని జీవిస్తున్న పేదలకు ప్రత్యామ్నాయం చూపించాలని నెమ్మాది కోరారు. వేరు, వేరుగా శాఖ మహాసభలో నెమ్మాది మాట్లాడారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) జాతీయ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ సీతారాం ఏచూరి, అమరవీరుల చిత్ర పటానికి పూల దండలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సమావేశంలో లక్కపాక ముత్తయ్య అధ్యక్ష వహించగా మండల కార్యదర్శి రణపంగ కృష్ణ, జిల్లా కమిటి సభ్యులు వీరబోయిన రవి, మండల కమిటీ సభ్యులు లక్కపాక ముత్తయ్య కొండేటి రాములు, గ్రామశాఖ నాయకులు భోగరాజు శ్రీకాంత్, ఎంపటి లక్ష్మయ్య, గూగుల సోమయ్య, బుల్లికొండ లింగయ్య, సద్దుల వెంకన్న, కొండేటి కృష్ణయ్య, భోగరాజు సోమయ్య, నాగయ్య, లింగయ్య, సైదులు మారుగోని తిరుపతమ్మ జంపాల లక్ష్మమ్మ భోగరాజు జానకమ్మ లక్కపాక వెంకన్న, నెమ్మది నాగయ్య పాల్గొన్నారు.

వరద బాధితులందరికీ న్యాయం చేయాలి

- ఇన్‌చార్జి ఆర్డీఓకు వినతి



నవతెలంగాణ-కోదాడటౌన్

ఇటీవల సంభవించిన వరదల వల్ల అతలాకుతలమైన కూచిపూడి గ్రామంలో నష్టపోయిన నిజమైన బాధితులకు నష్టపరిహారం అందించాలని మాజీ సర్పంచ్ బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి శెట్టి సురేష్ నాయుడు ఆధ్వర్యంలో ఆర్డీఓ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి ఇన్‌చార్జ్ ఆర్డీఓకు వినతి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రభుత్వం అందజేసిన నష్టపరిహారం అధికార పార్టీ నాయకుల కనుసన్నల్లో భాదితులకు అన్యాయం చేసారని ఆరోపించారు. భాదితులకు అండగా నిలవాల్సిన వారు రాజకీయం చేయడం సిగ్గుచేటని అన్నారు. ప్రభుత్వమే రేషన్ కార్డు ప్రామాణికం కాదు అని చెప్తుంటే కింది స్థాయి అధికారులు మాత్రం ఇలాంటి కుంటిసాకులు చెప్పి భాదితులకు అన్యాయం చేశారన్నారు. ఎవరికైతే న్యాయం జరగలేదో అలాంటి వారికి సర్వే చేసి న్యాయం చేయాలనీ అన్నారు. ఈ కార్యక్రమంలో శెట్టి చంద్రయ్య, శెట్టి రమేష్, శెట్టి వెంకట నారాయణ, షేక్ ఖరీం, కాస్తాల కోటయ్య, మెట్టు సాయయ్య, శెట్టి వెంకట్, గోపి, ప్రసన్న కుమార్, దుద్దెల నాగేంద్ర బాబు, నాగల్ల నాగేశ్వరరావు, బాలకృష్ణ, ముత్యం సతీష్, మరియమ్మ, శిరీష, సుశీల పాల్గొన్నారు.

వయోవృద్ధుల దినోత్సవం

కోదాడటౌన్: వయోవృద్ధుల దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రభుత్వం నిర్వహిస్తున్న వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం కోదాడ పట్టణంలోని స్థానిక పెన్షనర్స్ భవనంలో జిల్లా సంక్షేమ అధికారి నరసింహారావు ఆధ్వర్యంలో వయోవృద్ధులకు క్రీడా పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా అఖిల భారత వయోవృద్ధుల సమైక్య కార్యవర్గ సభ్యులు రావెళ్ల సీతారామయ్య క్రీడా పోటీలను ప్రారంభించారు. విజేతలకు అక్టోబర్ 1న బహుమతులు అందజేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా అధ్యక్షులు బొల్లు రాంబాబు, ఉపాధ్యక్షులు విద్యాసాగర్, ప్రధాన కార్యదర్శి హమీద్ ఖాన్ కోదాడ డివిజన్ అధ్యక్షులు గడ్డం నరసయ్య, హుజూర్ నగర్ డివిజన్ అధ్యక్షులు ధర్మూరి వెంకటేశ్వర్లు, పొట్ట జగన్మోహన్ రావు, నరసయ్య, హనుమారెడ్డి పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
యాదాద్రి భువనగిరి
శనివారం | సెప్టెంబర్ 28, 2024 | www.navatelangana.com

నేడు కలెక్టరేట్ ఎదుట ధర్నా

- సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు గొరిగే సోములు పిలుపు



నవతెలంగాణ-రామన్నపేట

పెండింగ్‌లో ఉన్న కార్మికుల వేతనాలు చెల్లించాలని, కనీస వేతనం రూ.25వేలు ఇవ్వాలని సీఐటీయూ ఆధ్వర్యంలో నేడు (ఈనెల 28న) కలెక్టరేట్ ఎదుట నిర్వహించే ధర్నాకు కార్మికులు అధిక సంఖ్యలో హాజరు కావాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు గొరిగే సోములు పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సెప్టెంబర్ 30న లేబర్ కమిషనర్ ఆఫీస్ ముందు జరిగే ధర్నాకు అధిక సంఖ్యలో హాజరు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్షులు వంగాల మారయ్య, గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల కార్యదర్శి నకిరేకంటి రాము, నాయకులు గన్నెబోయిన విజయభాస్కర్, తరిగొప్పుల వెంకటరెడ్డి, గొరిగే ఆది మల్లయ్య, రాసాల రమేష్, ప్రసాద్, చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

మహిళలు ఆర్థికంగా ఎదగాలి: అడిషనల్ కలెక్టర్

నవతెలంగాణ-బీబీనగర్



మహిళలు ఆర్థికంగా ఎదగాలని, మహిళా ఉన్నతి తెలంగాణ ప్రగతి అని జిల్లా అడిషనల్ కలెక్టర్ గంగాధర్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని మండల మహిళా సమాఖ్య భవనం వద్ద మహిళా శక్తి ప్రోగ్రాంలో భాగంగా పెరటి కోళ్ల పంపిణీ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. సందర్భంగా పట్టణానికి మంజూరైన 46 యూనిట్లను లబ్ధిదారులకు ఒక్కొక్కరికి 25 చొప్పున పంపిణీ చేసి మాట్లాడారు. గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ-జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థలో ఆధ్వర్యంలో చేపట్టిన పెరటి కోళ్ల పంపిణీ కార్యక్రమాన్ని మహిళలు అందరూ సద్వినియోగంచేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఓ నాగిరెడ్డి, డిపిఎం ఆనంద్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీనివాస్ రెడ్డి, అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్ శ్రీనివాస్, సీసీలు, వివోఏలు, తోపాటు లబ్ధిదారులు పాల్గొన్నారు.

కొండా లక్ష్మణ్ బాపూజీ సేవలు మరువలేనివి

- కలెక్టర్ హనుమంతు కే.జెండగే

నవ తెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

తెలంగాణ రాష్ట్ర సాధనకు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ చేసిన సేవలు మరువలేవని జిల్లా కలెక్టర్ హనుమంతు కే జండగే అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా వెనుక బడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు బాపూజీ 109వ జయంతి సందర్భంగా కలెక్టర్ అయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ బీసిల అభ్యున్నతి కోసం ఎంతో కృషి చేశారన్నారు. అందరు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీని మార్గదర్శకంగా తీసుకొని ముందుకు వెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గంగాధర్, జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టర్ బెన్ షాలోమ్, జిల్లా పరిషత్తు ముఖ్య కార్యనిర్వాహక అధికారి శోభారాణి, జిల్లా వెనుక బడిన తరగతుల సంక్షేమాధికారి యాదయ్య, జిల్లా అధికారులు, వివిధ సంఘాల నాయకులు, బాబు రావు, నర్సింహా, అశోక్, బంటు రామచంద్రయ్య, వెంకటేశం, వైకుంఠం, శ్రీరామ్ సత్యయ్య, ఆంజనేయులు పాల్గొన్నారు.

రాజపేట: మండలంలోని రఘునాథపురం గ్రామంలో శుక్రవారం రఘునాథ మార్కండేయ పద్మశాలి సంఘ భవనంలో కొండ లక్ష్మణ్ బాపూజీ జయంతి ఉత్సవాన్ని పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పద్మశాలి సంఘం అధ్యక్షులు భోగ వెంకటయ్య, కార్యనిర్వాహక అధ్యక్షులు బింగి సుదర్శన్‌లు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో శ్రీ రఘునాథ మార్కండేయ పద్మశాలి సంఘం సభ్యులు రాష్ట్ర జిల్లా మండల పద్మశాలి సంఘం నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

బీసీ నేత జూకంటి ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో..

కొండ లక్ష్మణ్ బాపూజీ జయంతిని మండల కేంద్రంలోని గాంధీ కూడలి వద్ద అఖిలపక్ష పార్టీలు, సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జూకంటి ప్రవీణ్ కుమార్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్షాల నేతలు నమిల మహేందర్ గౌడ్, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు తిరుమలేష్, భోగ జ్ఞానేందర్, రేగు సిద్దులు, బొంగోని ఉప్పలయ్య, చిన్నం గోవర్ధన్, పొన్నం సంతోష్, చిగుళ్ల బీరప్ప, బిర్రు పాండు, సీతయ్య, రవి, నరసయ్య పాల్గొన్నారు.

రామన్నపేట: కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా రామన్నపేట మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం బాపూజీ విగ్రహానికి మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పట్టణ ప్రధాన కార్యదర్శులు పోషబోయిన మల్లేశం, జాడ సంతోష్, నాయకులు నీలా దయాకర్, బందెల రాములు, సాల్వేర్ అశోక్, కన్నెబోయిన బలరాం, వేమవరం సుధీర్ బాబు, పున్న వెంకటేశం, దోమల సతీష్, గొరిగె నరసింహ, రచ్చ రమేష్, ఎండి అమేర్, కూనూరు ముత్తయ్య, మిర్యాల మల్లేశం, బొడ్డు అల్లయ్య రామిని లక్ష్మణ్, కూనూరు శ్రీనివాస్, లవణం రాము, ఆవుల శ్రీధర్, ఎండి అజాజ్ ఖాన్, మారోజు అనంత చారి, బొడ్డుపల్లి రాజు, జాల అమరేందర్ రెడ్డి, ఆంజనేయులు గౌడ్, నల్ల సైదులు, అంతటి మల్లయ్య, కోక్కు సాయి, శేఖర్, సత్తయ్య ఉన్నారు.

అలాగే.. మండల కేంద్రంలోని కొండ లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి పద్మశాలి సంఘాల ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం స్థానిక ఏరియా ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం మండల గౌరవ అధ్యక్షులు



భువనగిరి కలెక్టరేట్.

సంగిశెట్టి సుదర్శన్, తౌటం బిక్షపతి, పట్టణ అధ్యక్షులు రచ్చ యాదగిరి, కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు గోదాసు పృథ్వీరాజ్, సిపిఐ మండల కార్యదర్శి ఊట్కూరి నరసింహ, సీపీఐ(ఎం) జిల్లా కార్యవర్గ సభ్యులు జల్లెల పెంటయ్య, నాయకులు అప్పం లక్ష్మీనర్, బడుగు రమేష్, పున్న వెంకటేశం జేల్లా వెంకటేష్, కైరం కొండ నాగభూషణం, సురపల్లి యాదగిరి, వనం విటల్, మిర్యాల భాస్కర్, చలమల్ల భూపాల్, అంతటి మల్లేష్, రాపోలు రమేష్, కందుల హనుమంతు, ఎండి జమీరోద్దీన్, సంగిశెట్టి బాబు పాల్గొన్నారు.

భూదాన్ పోచంపల్లి: బాపూజీ జీవితం తెరిచిన పుస్తకమని కేఎల్బీ ఫౌండేషన్ చైర్మన్ రాపూర్ జ్ఞానేశ్వర్ అన్నారు. శుక్రవారం ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతిని ఘనంగా నిర్వహించి మాట్లాడారు. కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయ సాధనకు కేఎల్బీ ఫౌండేషన్ ఏర్పాటు చేశామని అ దిశగా మిగతా బీసీ కులాలతో మామెకై బీసీ వాదాన్ని ప్రజల్లోకి బలంగా తీసుకుపోతామన్నారు. బీసీ లకు వారి హక్కులు దక్కినప్పుడే బీసీలు అభివృద్ధి చెందుతారని, వాటిని సాధించుకోటానికి " కొండా లక్ష్మణ్ బాపూజీ ఫౌండేషన్ కార్యక్రమాలను తీసుకొని ముందుకెళ్తుందన్నారు. ఈ కార్యలామంలో ఫౌండేషన్ ప్రతినిధులు బరత వాసుదేవ్, ఏలే భిక్షపతి మరయు చింతకింది రమేష్ కార్మిక సంఘం నాయకులు అంకం పాండు, అంకం మురళి, మెరుగు శశికళ, ఆంజనేయులు, హన్మంతు పాల్గొన్నారు.

మోత్కూర్ : కొండ లక్ష్మణ్ బాపూజీ జయంతిని మోత్కూరు పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ పాల్గొని నివాళులర్పించి మాట్లాడారు. తెలంగాణ కోసం తొలి దశ ఉద్యమంలో పాల్గొని తన ఎమ్మెల్యే పదవికి మంత్రి పదవికి రాజీనామా చేశారన్నారు. అనంతరం ఈ చౌరస్తాను కొండా లక్ష్మణ్ బాపూజీ చౌరస్తాగా నామకరణం చేశారు. ఈ కార్యక్రమంలో మోత్కూర్ మున్సిపల్ చైర్ పర్సన్ గుర్రం కవిత లక్ష్మి నరసింహ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ బొల్లెపల్లి వెంకటయ్య, రైతు సేవా సహకార సంఘం చైర్మన్ పేలపూడి వెంకటేశ్వర్లు, మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్, మోత్కూర్ మండల మరియు పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షులు మహేశ్వరం వెంకటేశ్వర్లు పోచం బిక్షపతి చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాసికంటి లక్ష్మీ నరసయ్య, తెలంగాణ ప్రాంతం పద్మశాలి సంఘం చేనేత విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు పోచం కన్నయ్య, పద్మశాలి సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ గుండు ప్రసాద్, తెలంగాణ రాష్ట్ర పద్మశాలి మహిళా విభాగం కార్యదర్శి రేగోటి ఉషారాణి, జిల్లా పద్మశాలి సంఘం ఉపాధ్యక్షుడు గంగుల రాములు, జిల్లా జిల్లా మహిళా ప్రచార కార్యదర్శి దొర్నం సుజాత, మండల కార్యనిర్వాక అధ్యక్షుడు నల్ల యాదగిరి పట్టణ ప్రధాన కార్యదర్శి జిల్లా రవీందర్, మండల ఉపాధ్యక్షులు తాటి లక్ష్మణ్ వంగరి రాములు పాల్గొన్నారు.

చౌటుప్పల్: పట్టణకేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో కొండా లక్ష్మణ్‌బాపూజీ జయంతిని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు కొండా లక్ష్మణ్‌బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కోమటిరెడ్డి నర్సింహారెడ్డి, వైస్‌చైర్మన్ బత్తుల శ్రీశైలం, కౌన్సిలర్లు కోరగోని లింగస్వామి, ఎమ్‌డి.బాబాషరీఫ్, ఆలె నాగరాజు, నాయకులు తాడూరి పరమేశ్, ఉష్కాగుల రమేశ్, బొడిగె బాలకృష్ణ, కామిశెట్టి భాస్కర్, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

ఆలేరుటౌన్: కొండ లక్ష్మణ్ బాపూజీ జయంతిని ఆలేరు మండల కేంద్రంలో మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు పుట్ట మల్లేష్ గౌడ్, మాజీ సర్పంచ్ చింతకింది మురళి, మాజీ జెడ్పిటిసి బొట్ల పరమేశ్వర్, జిల్లా గ్రంథాలయ డైరెక్టర్ ఆడేపు బాలస్వామి, కౌన్సిలర్ బేతి రాములు, పద్మశాలి సంఘం మాజీ అధ్యక్షులు బింగి నరసింహులు, రచ్చ రామ్ నరసయ్య, బింగి రవి, పత్తి వెంకటేష్, గట్టు రాజు, కటకం మల్లేష్, మెరుగు కృష్ణ, చింతకింది వెంకటయ్య, చిట్టి మిల్ల వెంకటేష్ పాల్గొన్నారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా ఎంపీడీవో సత్య ఆంజనేయ ప్రసాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి నిర్వహించారు. అలాగే.. టీడీపీ ఆధ్వర్యంలో కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతిని నిర్వహించారు. ఈ



ఆలేరు టౌన్..

కార్యక్రమంలో నియోజక వర్గ తెలుగుదేశం పార్టీ కో ఆర్డినేటర్ రేగు బాల నర్సింహులు, ఆలేరు మండల పార్టీ అధ్యక్షుడు మల్ రెడ్డి సాంబిరెడ్డి, అనంతుల నర్సింహారెడ్డి, గడ్డం అంజయ్య, రాచర్ల నర్సింహులు, భోగ సంతోష్, వడ్డేమాన్ వెంకటేష్, కుడికాల రాజీవ్ పాల్గొన్నారు. అలాగే పట్టణ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో బాపూజీ జయంతి వేడుకలు నిర్వహించారు. పట్టణ పద్మశాలి సంఘం ఆలేరు ప్రధాన కార్యదర్శి చిక్క శ్రవణ్ కుమార్, పద్మశ్రీ అవార్డు గ్రహీత చింతకింది మల్లేశం, మాజీ సర్పంచ్ చింతకింది మురళి పూలమాలలు వేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ భేతి రాములు, కందగట్ల నరేందర్, బింగి నరసింహులు, ఆడెపు బాలస్వామి, గుజ్జ అశోక్ , బడుగు జహంగీర్ , కటకం బాలరాజ్ భేతి శ్రీనివాస్, భోగ వెంకటాచలం , ఆలేరు చేనేత కార్మిక సంఘం అధ్యక్షులు గట్టు రాజు, ప్రధాన కార్యదర్శి మెరుగు శ్రీధర్, కొండ కిషోర్, అమృతం నరసింహులు, ఆడెపు రాములు, బేతి బాలరాజు, బిర్రు లక్ష్మీపతి , రాపల్లి విక్రమ్, భోగ సంతోష్ చిట్టిమిళ్ల సిద్ధిరాములు, ఉదయ్, ఎలగందుల సురేష్ , రాచర్ల నర్సింహులు, రామ్ నర్సయ్య, పద్మ సుదర్శన్, రేగోటి వెంకటేశం, సందే ఉప్పలయ్య, సీత నవీన్ , పాశికంటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. కొలనుపాక గ్రామంలో పద్మశాలి సంఘం అధ్యక్షులు నోముల వాసుదేవ్ ఆధ్వర్యంలో కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.

మూసీ ప్రాంత ప్రజల మనుగడ పాలకులకు పట్టదా ?

- సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మా

నవతెలంగాణ-భూదాన్ పోచంపల్లి

మూసీ జల కాలుష్యంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్న పరివాహక ప్రాంత ప్రజలు, పశు పక్ష్యాదుల మగుగడ్ పాలకులకు పట్టదా అని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మా ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. శుక్రవారం భూదాన్ పోచంపల్లి మండల పరిధిలోని కనుముకుల గ్రామంలో సీపీఐ(ఎం) 13వ శాఖ మహాసభ బోయపల్లి పురుషోత్తంరెడ్డి అధ్యక్షతన నిర్వహించగా ఈ మహాసభకు హాజరై మాట్లాడారు. నూటికి నూరు శాతం మూసీ ప్రాంతమైన భూదాన్ పోచంపల్లి మండలం ఒకపక్క మూసీ కాలుష్యంతో మరోపక్క పరిశ్రమల వాయు కాలుష్యంతో క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులు సోకుతున్నాయని అన్నారు. మూసీ నీటి శుద్ధి కోసం అన్ని ప్రాంతాలలో యంత్రాలను ఏర్పాటు చేయాలని, మూసీ ప్రాంత గ్రామాలలో ఇంటింటి సర్వే నిర్వహించి వారికి వస్తున్న జబ్బులను గుర్తించి వాటి నివారణ కోసం వారికి మందులు ఫ్రీగా అందించాలని ప్రభుత్వాన్ని సూచించారు. రానున్న కాలంలో సిపిఎం ఆధ్వర్యంలో మూసీ జల కాలుష్యానికి వ్యతిరేకంగా ప్రత్యామ్నాయ గోదావరి జలాల కోసం ఉద్యమాలు కొనసాగిస్తామని ఆ ఉద్యమాలలో మూసీ ప్రాంత ప్రజలందరూ పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఇంకా ఈ మహాసభలో సిపిఎం మండల కార్యదర్శి సభ్యులు కోట రామచంద్రారెడ్డి, మంచాల మధు, ప్రసాదం విష్ణు పాల్గొని ప్రసంగించగా గ్రామ శాఖ కార్యదర్శి నెలికంటి జంగయ్య, కూసుకుంట్ల జంగారెడ్డి, కుంభం జనార్ధన్, నెలికంటి నిర్మల, కోట పాండురంగారెడ్డి, సామల బుచ్చిరెడ్డి, కోట జనార్ధన్ రెడ్డి, కుంభం అచ్చయ్య, కోట భూపాల్ రెడ్డి, సామల నర్సిరెడ్డి, మేకల నరసింహ, ఎలమ సత్తిరెడ్డి, నూకల బుచ్చయ్య కందాడి గోపాల్ రెడ్డి పాల్గొన్నారు.

స్టాండింగ్ కమిటీ సభ్యులుగా ఎంపీ చామల

నవతెలంగాణ-భువనగిరి

రాజ్యసభ నుండి 10 మంది ఎంపీలు, లోక్ సభ నుండి 21 మంది ఎంపిలతో కూడిన కమిటీని గురువారం రాత్రి పార్లమెంటరీ బులిటెన్‌లో ప్రకటించారు. ఈ కమిటీకి ఆంధ్రప్రదేశ్‌లోని ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి చైర్మెన్‌గా వ్యవహరిస్తారు. తెలంగాణ రాష్ట్రం నుండి భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి కమిటీ సభ్యులుగా ఉంటారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం అమలు, గృహ నిర్మాణం మరియు పట్టణ వ్యవహారాల కేంద్ర మంత్రిత్వ శాఖ పని తీరు, పరిశీలన వ్యవహారాలకు ప్రతినిధిగా ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ఉంటారు.

ఐఎఫ్‌డబ్ల్యుజే సమావేశాలకు తరలిన జర్నలిస్టు ప్రతినిధులు

నవతెలంగాణ-భువనగిరి

ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని మథుర(బృందావన్)లో రేపటి నుంచి మూడు రోజులు జరుగనున్న ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్(ఐఎఫ్ డబ్ల్యు జే) జాతీయ కౌన్సిల్ సమావేశాలకు తెలంగాణ రాష్ట్రం నుంచి ప్రతినిధులు శుక్రవారం బయలుదేరి వెళ్లారు. ఐఎఫ్‌డబ్ల్యుజే అనుబంధ తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టిడబ్ల్యుజేఎఫ్) ఆధ్వర్యంలో వివిధ జిల్లాల నుంచి సుమారు 70 మంది జర్నలిస్టులు వెళుతున్నారు. జాతీయ సమావేశాలకు వెళుతున్న ప్రతినిధులలో ఐఎఫ్‌డబ్ల్యు జే కార్యదర్శి పులిపలుపుల ఆనందం, టిడబ్ల్యుజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య, ఉపాధ్యక్షులు బండి విజయకుమార్, వల్లాల జగన్, కార్యదర్శులు కొలుపుల వివేకానంద, కర్రా అనిల్ రెడ్డి, నేషనల్ కౌన్సిల్ సభ్యులు రమాదేవి, యూసుఫ్, మధుసూదన్, భాస్కర్, మోయిజ్, దయాకర్ ఉన్నారు.

నరేందర్ రెడ్డి, కృష్ణయ్యలకు ఘన సన్మానం

నవతెలంగాణ-ఆలేరుటౌన్

మండలంలోని శారాజీపేట గ్రామం నుండి ఇటీవల నూతనంగా ఎన్నికైన ఉమ్మడి రంగారెడ్డి, నల్లగొండ మదర్ డెయిరీ డైరెక్టర్‌గా బత్తుల నరేందర్ రెడ్డికి, ఆలేరు మార్కెట్ కమిటీ డైరెక్టర్‌గా ఎన్నికైన చిలుకు కిష్టయ్య లకి శారాజీపేట కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ ఆధ్వర్యంలో సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షులు కంతి నాగరాజు, ఉప అధ్యక్షులు పెండ్యాల నాగరాజు, కోశాధికారి దూడల అనిల్, మాజీ వైయస్ ఎంపీపీ రవి, మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు మధు, మాజీ ఉపసర్పంచ్ కిష్టయ్య మాజీ వార్డు సభ్యుడు స్వామి, సీనియర్ నాయకులు, శేఖర్, వెంకటేష్, శ్రీనివాస్, కృష్ణ, రసూల్, కుమార్, పి వెంకటేష్, దశరాధ, నర్సింహాలు, ఎలారాజా, రాములు, సత్తయ్య, యూత్ నాయకులు కళ్యాణ్ గౌడ్, ఉదయ్, చందు, సంతోష్, ప్రశాంత్, రాకేష్ పాల్గొన్నారు.

'సిమెంట్ పరిశ్రమ నెలకొల్పితే ఉద్యమిస్తాం'

నవతెలంగాణ-రామన్నపేట



మండల కేంద్రంలో కెమికల్ సిమెంట్ పరిశ్రమను నెలకొల్పితే సీపీఐ ఆధ్వర్యంలో ఉద్యమిస్తామని ఆ పార్టీ మండల కార్యదర్శి ఉట్కూరి నరసింహ హెచ్చరించారు. శుక్రవారం స్థానిక రహదారి బంగ్లాలో నిర్వహించిన సీపీఐ మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. మండల పరిసర ప్రాంత గ్రామాల ప్రజలు ఆరోగ్యాన్ని దెబ్బ తీసే అంబుజా సిమెంట్ పరిశ్రమను నెలకొల్పాలనే ప్రయత్నాన్ని విరమించుకోవాలని అన్నారు. ప్రజాభిప్రాయ సేకరణకు పరిసర మండలాల గ్రామాల్లో చాటింపు చేసి గ్రామాల్లోని తీసుకోవాలని. ప్రజాభిప్రాయ సేకరణ సమయాన్ని పొడిగించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి శివరాత్రి సమ్మయ్య, ఊట్కూరి భగవంతం, గంగాపురం వెంకటయ్య, విరమల్ల ముత్తయ్య, కళ్లెం రామచంద్రం, రచ్చ యాదగిరి, కళ్లెం యాదగిరి, ఊట్కూరు కృష్ణ, ఏనుతల రమేష్, జగన్నాథం, గండికోట నరసింహ్మ పాల్గొన్నారు.

స్థానిక పరిశ్రమల్లో యువతకు అవకాశం కల్పించాలి

- డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేష్



నవతెలంగాణ-బీబీనగర్

మండల వ్యాప్తంగా ఉన్న అనేక పరిశ్రమలో స్థానిక యువతకు ప్రభుత్వం కల్పించిన చట్ట ప్రకారం 75శాతం ఉద్యోగ అవకాశాలు కల్పించాలని డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేష్ ప్రభుత్వాన్ని, పరిశ్రమల యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలో మండల ఉపాధ్యక్షులు మంద కిరణ్ కుమార్ అధ్యక్షతన నిర్వహించిన మండల మహాసభలో ఆయన మాట్లాడారు. చట్ట ప్రకారం స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు ఇవ్వకుండా పరిశ్రమల యాజమాన్యాలు పొరుగు రాష్ట్రాలైన బీహార్ ,ఒరిస్సా, మధ్యప్రదేశ్, పశ్చిమబెంగాల్, ఇతర రాష్ట్రాల నుండి వలస కార్మికులను తీసుకువచ్చి తక్కువ వేతనాలతో పని చేయించుకుంటున్నారని తెలిపారు. ఇకనైనా యువతకు అవకాశాలు కల్పించి వారి బతుకులో వెలుగులు నింపాలని వారు కోరారు. ఈ సమావేశంలో డివైఎఫ్ఐ మండల కార్యదర్శి బండారు శ్రావణ్, బండారు భాను, ఓవల్ దాస్ శ్రావణ్, బానోతు వినోద్, సంజీవ, శివకుమార్ పాల్గొన్నారు.

సంక్షేమ పథకాల అమలులో కాంగ్రెస్ విఫలం

నవతెలంగాణ-చౌటుప్పల్‌రూరల్

తెలంగాణలో సంక్షేమ పథకాల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ గంగిడి మనోహర్ రెడ్డి అన్నారు. శుక్రవారం చౌటుప్పల్ మున్సిపల్, చౌటుప్పల్ రూరల్, నారాయణపూర్ మండలాల్లో బీజేపీ సభ్యత్వ నమోదు సమీక్షా సమావేశం లక్కారంలోని బేతి సుభాష్ రెడ్డి ఫామ్ హౌస్ లో మునుగోడు అసెంబ్లీ కన్వీనర్ దూడల భిక్షంగౌడ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి మనోహర్ రెడ్డి హాజరై మాట్లాడారు. అనంతరం ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతిని నిర్వహించారు. ఈ సమావేశంలో ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి బిజెపి నాయకులు తుళ్ళ వీరేందర్ గౌడ్, నల్లగొండ జిల్లా సభ్యత్వ ప్రముఖ్, వివిధ మండలాల అధ్యక్షులు కంచర్ల గోవర్ధన్ రెడ్డి, చినుకని మల్లేష్ యాదవ్, సుర్వి రాజు గౌడ్, రమణగొని శంకర్, బచ్చనగొని దేవేందర్ యాదవ్, పోలోజు శ్రీధర్ బాబు, బత్తుల జంగయ్య గౌడ్, సభ్యత్వ ప్రముఖులు ఆలే చిరంజీవి, భాస్కర నరసింహ, గుజ్జుల సురేందర్ రెడ్డి, ముత్యాల భూపాల్ రెడ్డి, కాయితి రమేష్ గౌడ్, కైరంకొండ అశోక్ పాల్గొన్నారు.

ప్రపంచ వయోవృద్ధుల దినోత్సవం

నవతెలంగాణ-భువనగిరి

అంతర్జాతీయ వయోవృద్ధుల వారోత్సవాలలో భాగంగా ఈరోజు రాయగిరి నందు సహృదయ అనాధ వయోవృద్ధుల ఆశ్రమంలో జిల్లా సంక్షేమ అధికారి. కె నరసింహారావు సహృదయ ఆశ్రమము లో ఉన్న వయోవృద్ధులకు వాఖ్ తాన్ రన్ నిర్వహించి వయోవృద్ధుల రక్షణ మరియు హక్కునిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. వృధుల సంక్షేమం కోసం శాఖా పరమైన సహాయం అందిస్తామని మరియు ప్రభుత్వం నుండి వచ్చే బెనిఫిట్స్ గురించి తెలియజేస్తూ ఆశ్రమంలో ఉన్న వయోవృద్ధులందరికీ పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వయోవృద్ధుల అసోసియేషన్ మెంబర్స్ పోలి శంకర్ రెడ్డి. ఎం బాలేశ్వర్ అంజయ్య శ్రీనివాస్ రెడ్డి. నరసింహ రెడ్డి. సిడిపివోలు శైలజ. స్వరాజ్యం. సూపరింటెంట్ శశికళ పాల్గొన్నారు.

పోచంపల్లికి మంజూరైన ఇనిస్టిట్యూట్‌ను తరలించవద్దు

- మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత



నవతెలంగాణ-ఆలేరుటౌన్

బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో యాదాద్రి జిల్లా పోచంపల్లికి మంజూరు చేయించిన ఐఎఎస్టీ ఇన్నిట్యూట్‌ని ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలోని ముచ్చింతలకు తరలించవద్దని ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం ఆర్‌అండ్‌బి అతిథి గృహంలో ఆమె మాట్లాడారు. ఐఎస్‌టి ఇనిస్ట్యూట్‌ని తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు మంజూరు కొరకు కేంద్రం ఒప్పించారని గుర్తు చేశారు. యాదాద్రి జిల్లా, పరిసర జిల్లాలలో లక్షల మంది చేనేత కళాకారులు, కార్మికులు ఉన్నారని, ఇనిస్ట్యూట్ ఎంతగానో ఉపయోగపడుతుందని చెప్పారు. ఐఎఎస్టీ ఇన్నిట్యూట్‌కు కొండ లక్ష్మణ్ బాపూజీ పేరు పెడతమని ముఖ్యమంత్రి చెప్పడాన్ని స్వాగతిస్తున్నామన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య టిఆర్ఎస్ మండల పట్టణ అధ్యక్షులు గంగుల శ్రీనివాస్, పుట్ట మల్లేశం, మాజీ జెడ్పిటిసి బోట్ల పరమేశ్వర్, మాజీ సర్పంచ్ చింతకింది మురళి, మండల, పట్టణ జనరల్ సెక్రెటరీలు, రచ్చ రామ్ నరసయ్య కుండే సంపత్, కౌన్సిలర్లు బేతి రాములు, జూకంటి శ్రీకాంత్,కందుల శ్రీకాంత్, నాయకులు రచ్చ కావ్యశ్రీ, జల్లి నరసింహులు, ఆడేపు బాలస్వామి, జూకంటి ఉప్పలయ్య, పత్తి వెంకటేష్, దయ్యాల సంపత్ బీఆర్ఎస్ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

రాజపేట: మండలంలోని నర్సాపురం గ్రామంలో కిసాన్ పాల ఉత్పత్తి సహకార సంఘం సభ్యుడు అయిన రాంగళ్ల మల్లేష్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా.. వారి కుటుంబానికి మదర్ డెయిరీ నుండి వచ్చిన 5 వేల రూపాయలను చైర్మెన్ ఎమ్మ వెంకటేష్, డైరెక్టర్లులు కలిసి వారి కుటుంబానికి అందజేశారు. పాల ఉత్పత్తిదార సహకార సంఘానికి వారి కుటుంబం కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో చైర్మన్ వెంకటేష్, సభ్యులు పాల్గొన్నారు.

బొమ్మలరామరం: మండలంలోని చీకటిమామిడి ప్రాథమిక పాఠాశాలలో విధులు నిర్వహించి బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులను శుక్రవారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి మచ్చ శ్రీనివాస్ గౌడ్, రంగా రామా గౌడ్, రాగుల బలరాం, గొడుగు చంద్రమౌళి, శ్రీనివాస్ రావు, మహేష్, భాను ప్రకాష్, సుధాకర్ రెడ్డి, నరసింహ, అమరేందర్, రాజు పాల్గొన్నారు.

రాజాపేట: మండలంలోని రఘునాథపురం గ్రామంలో సకినాల సుశీల ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా.. వారి కుటుంబానికి రఘునాథపురం తాజా మాజీ యంపీటీసీ బుడిగే రేణుకపెంటయ్యగౌడ్ శుక్రవారం 50 కిలోల బియ్యం అందజేసారు. ఈ కార్యక్రమంలో కటకం గణేష్, బల్ల మహేష్, ఎలిగేటి మధు, వల్లల నరేష్, బొమ్మ నరేష్, గోలి కిరణ్, సకినల సతీష్, బొమ్మ వెంకటేష్ పాల్గొన్నారు.

రాజాపేట: మండలంలోని కురారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయురాలు సుజాత నియోజవర్గ స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికయ్యారు. శుక్రవారం ఉత్తమ ఉపాధ్యాయురాలు సుజాతను మాజీ విద్యా కమిటీ చైర్మన్ పాండవుల బసవయ్యగౌడ్ ప్రధానోపాధ్యాయులు కోటిరెడ్డి, ఉపాధ్యాయులు పరమేశ్వరులు శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు.

రాజాపేట: మండలంలోని జాల గ్రామానికి చెందిన మదర్ డెయిరీ డైరెక్టర్ గొల్లపల్లి రామ్ రెడ్డి తండ్రి గొల్లపల్లి కృష్టారెడ్డి(97) శుక్రవారం మృతి చెందాడు. గత 20 రోజులుగా అనారోగ్యం బారిన పడిన కృష్టారెడ్డి మృతి చెందగా పలువురు ప్రముఖులు సంతాపం తెలిపారు. శనివారం సొంత గ్రామమైన జాలలో అంత్యక్రియలు జరుగుతాయని చెప్పారు.

రుణమాఫీ చేయడంలో ప్రభుత్వం విఫలం

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మేక అశోక్ రెడ్డి

నవతెలంగాణ-రామన్నపేట



రూ.2 లక్షల రైతు రుణమాఫీ చేయడంలో ప్రభుత్వం విఫలమైందని, ఎలాంటి షరతులు లేకుండా అందరికీ సత్వరమే రుణమాఫీ చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మేక అశోక్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం మండలంలోని సిరిపురం గ్రామంలో ఆ పార్టీ గ్రామ శాఖ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పాల్గొని మాట్లాడారు. 42 లక్షల మంది రైతులకు 31 వేల కోట్ల రూపాయలు మాఫీ చేస్తామని చెప్పి కేవలం 18 వేల కోట్లు మాత్రమే మాఫీ చేశారన్నారు. రైతు భరోసా 15 వేల రూపాయలు ఇస్తామని చెప్పి ఖరీఫ్ సీజన్ ముగిసి, రబీ సీజన్ ప్రారంభమైనా ఇప్పటికీ చెల్లించలేదన్నారు. ఈ సమావేశంలో ఆ పార్టీ మండల కార్యదర్శి వర్గ సభ్యులు బలుగూరి అంజయ్య, శాఖ కార్యదర్శి అంబటి మల్లారెడ్డి, గ్రామ శాఖ నాయకులు బడుగు రమేష్, అంబటి సురేందర్ రెడ్డి, దాడి మల్లారెడ్డి, కూనూరు వెంకటేశం, కూనూరు గణేష్, గుంజే సైదులు, మార్త భూపాల్ పాల్గొన్నారు.

త్రిబుల్ ఆర్ భూ నిర్వాసితుల సమస్యలను పరిష్కరించాలి



నవతెలంగాణ-చౌటుప్పల్

త్రిబుల్ ఆర్ భూ నిర్వాసితుల సమస్యలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పరిష్కరించాలని చౌటుప్పల్ సింగిల్‌విండో ఛైర్మెన్ చింతల దామోదర్‌రెడ్డి, రైతుసంఘం రాష్ట్రకమిటీ సభ్యులు బూర్గు కృష్టారెడ్డి డిమాండ్‌చేశారు. శుక్రవారం త్రిబుల్ ఆర్ భూ నిర్వాసితుల ఐక్యవేదిక ఆధ్వర్యంలో మున్సిపల్ పరిధిలోని లింగారెడ్డిగూడెం గ్రామంలోని శుభం ఫంక్షన్‌హాల్‌లో జీఎంపీఎస్ జిల్లా గౌరవ అధ్యక్షులు బండారు నర్సింహా అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ త్రిబుల్ ఆర్ లో భూములు, ఇండ్ల స్థలాలు, ప్లాట్లు, ఇండ్లు కోల్పోతున్న బాధితులను ఆదుకొని, తక్షణమే వారి సమస్యలు పరిష్కరించాలని కోరారు. త్రిబుల్ ఆర్ అలైన్‌మెంట్ 28 నుండి 40 కిలోమీటర్లకు మార్చాలని డిమాండ్‌చేశారు. ఈ సమావేశంలో నాయకులు మారుపాక రామలింగం, ఢిల్లీ మాధవరెడ్డి, బొడ్డు శ్రీనివాస్‌రెడ్డి, ఆకుల ధర్మయ్య, ఉష్కాగుల రమేశ్, గుండెబోయిన వెంకటేశం, చెన్నబోయిన వెంకటేశం, చిన్నం బాలరాజు, సందగల్ల మల్లేశ్‌గౌడ్, దబ్బటి రాములు, శ్రీనివాస్‌రెడ్డి, రాంరెడ్డి, దొనకొండ శంకర్, నర్సిరెడ్డి, బోరెం ప్రకాశ్‌రెడ్డి, జాల శ్రీశైలం, జంగయ్య, వెంకటేశం, యాదయ్య శ్రీకాంత్, బుచ్చిరెడ్డి పాల్గొన్నారు.

పంటల సాగులో మెళకువలపై అవగాహన

- ఏరువాక కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ బి అనిల్ కుమార్

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్



భువనగిరి మండలంలోని బొల్లేపల్లి గ్రామ రైతు వేదికలో "మొక్కజొన్న లో సమగ్ర సస్యరక్షణ" అనే అంశంపై ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఏరువాక కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ బి అనిల్ కుమార్ ఆధ్వర్యంలో రైతు శిక్షణా కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. వ్యవసాయ విద్యార్థినుల గ్రామీణ వ్యవసాయ కృషి అనుభవ కార్యక్రమంలో భాగంగా గ్రామీణ భాగస్వామ్య విశ్లేషనాత్మక సదస్సు నిర్వహించారు. గ్రామంలో గల వనరులను మరియు వ్యవస్థలను సామాజిక పటం ద్వార వివరిస్తూ, అధిక దిగుబడికి పాటించవలసిన మెళకువలను రైతులకు వివరించారు. ఏరువాక కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త, డా. బి. అనిల్ కుమార్, ప్రస్తుతం వివిధ పంటలలో చేపట్టవలసిన చీడపీడల యాజమాన్యాన్ని రైతులకు వివరించారు. సహాయ వ్యవసాయ సంచాలకులు, బి. వెంకటేశ్వర రావు వ్యవసాయ శాఖ సేవలను సద్వినియోగం చేసుకోవాలని, పచ్చి రొట్ట పంటలను, భాస్వరాన్ని కరిగించే జీవన ఎరువులను వాడటం అలవాటు చేసుకోవాలని సూచించారు. శాస్త్రవేత్త, కె. మమత వరిలో సమగ్ర పోషక యాజమాన్యం , యాసంగి పంటల వివరాలను రైతులకు తెలిపారు. అనంతరం గ్రామంలోని వరి పంటలను శాస్త్రవేత్తలు పరిశీలించి యాజమాన్య పద్ధతులను వివరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి సతీష్, బొల్లేపల్లి గ్రామ వ్యవసాయ విద్యార్థినులు- చిన్మయి, రుచిక, సాయిప్రియ, స్రవంతి, జాహ్నవి, గ్రామ అభ్యుదయ రైతులు - ఏనుగు వెంకట్ రెడ్డి, వనం రమేష్, బాలరాజు రైతులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
4
నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి
శనివారం | సెప్టెంబర్ 28, 2024 | www.navatelangana.com

బాధితులకు సెల్ ఫోన్లు అప్పగింత

నవతెలంగాణ-కొండమల్లేపల్లి



కొండమల్లేపల్లి పట్టణానికి చెందిన అందుగుల నాగరాజు, నేతల ఆనందం, రమావత్ నగేష్, నాంపల్లి మండలం దేవత్ పల్లి గ్రామానికి చెందిన జగన్మోహన్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం చెందిన కావలి సామ, సాయి కిరణ్లు తమ ఫోన్లను పోగొట్టుకోవడంతో బాధితులు గతంలో స్థానిక పోలీస్ స్టేషన్ నందు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకున్న ఎస్ఐ. రామ్మూర్తి రాష్ట్ర ప్రభుత్వం తీసుకు వచ్చినటువంటి సిఈ ఐ ఆర్ అనే యాప్ లో నమోదు చేసి పోయిన సెల్ ఫోన్లను వాడుతున్న వ్యక్తుల వద్ద నుంచి రికవరీ చేసి శుక్రవారం స్థానిక పోలీస్ స్టేషన్లో ఐదుగురి బాధితులకు ఎస్ఐ. రామ్మూర్తి ఫోన్లను అందజేశారు. ఈ సందర్భంగా బాధితులు పోయిన తమ సెల్ ఫోన్లను వెతికి తమకు అందజేసినటువంటి కొండమల్లేపల్లి పోలీసులకు ఎస్సై కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐడి పార్టీ సిబ్బంది హేము నాయక్, పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

బాధిత కుంటుంబానికి అండగా ఎమ్మెల్యే

నవతెలంగాణ- చింతపల్లి



పార్టీలు కాదు ముఖ్యం దేవరకొండ నియోజకవర్గ ప్రజల శ్రేయస్సు ముఖ్యమని అందరికీ అందుబాటులో ఉండి తానునున్నాంటూ ఎమ్మెల్యే బాలునాయక్ బాధిత కులుంబాలకు అండగా నిలుస్తున్నాడు. మండలంలోని పాలెంతండా గ్రామానికి చెందిన నేనావత్ సూర్య నాయక్ గతేడాది మృతిచెందడంతో పెద్ద దిక్కును కోల్పోయిన ఆ కుటుంబానికి అండగా ఉంటానని ఇచ్చిన మాట ప్రకారం శుక్రవారం వారి కుటుంబ సభ్యులకు 3 ఎకరాల భూమిని కేటాయిస్తూ పట్టా పత్రాన్ని వారి కుమారుడికి అవుట్సోర్సింగ్ ఉద్యోగిగా నియామక పత్రాన్ని అందజేశారు. పలువురు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నల్గొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్,మాజీ జడ్పీటీసీ హరి నాయక్, డి.ఎస్.పి గిరిబాబు,ఆర్డీఓ శ్రీరాములు,ప్రజా ప్రతినిధులు, నాయకులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

రైతులందరికీ రుణాలు ఇవ్వాలి



- బ్యాంకర్లు ఇచ్చిన లక్ష్యాన్ని అధిగమించాలి
- కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

రైతులందరికీ కొత్త రుణాలు అందజేయాలని రుణాల మంజూరులో జాప్యం చేయడం సరి కాదని జిల్లా కలెక్టర్ తేజస్ నందులాల్ తెలిపారు. శుక్రవారం కలెక్టర్ సమావేశ మందిరం నందు బ్యాంకర్లతో డి సి సి,డిఎల్ ఆర్ సి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులందరికీ కొత్త రుణాలు వెంటనే మంజూరు చేయాలని రుణ మంజూరులో బ్యాంక్ అధికారులు నిర్లక్ష్యం వహించకుండా వెంటనే రుణాలు అందజేయాలన్నారు. గడచిన ప్రస్తుత ఆర్థిక సంవత్సరాలుగా మొదటి మూడు నెలలు బ్యాంకర్లు ప్రజలకు ఎలాంటి సహాయ సహకారాలు అందించారో బ్యాంకులవారిగా వివరాలు అడిగి తెలుసుకున్నారు .ఈ ఆర్థిక సంవత్సరం లో (24 -25)8994.16 కోట్ల రూపాయలను లక్ష్యంగా ఎంచుకోవడం జరిగిందని, ఈ మూడు నెలలలో ఏప్రిల్ నుండి జూన్ వరకు2975.17 కోట్లను బ్యాంకర్లు ప్రజలకు రుణాల రూపంలో ఇచ్చారని 33.08శాతం శాతం లక్ష్యాన్ని సాధించామని ఎల్డిఎం తెలిపారు. అదేవిధంగా పిఎం సన్నిధి పథకంలో భాగంగా గడిచిన మూడు నెలలలో 21,354 వీధి వ్యాపారులకు రుణాలు అందించుటకు లక్ష్యంగా పెట్టుకొనగా 19389 మంది వీధి వ్యాపారులకు మెప్మా ద్వారా రుణాలు మంజూరు చేసినట్టు తెలిపారు. 90.79 శాతం లక్ష్యాన్ని సాధించామని తెలిపారు. పంట రుణాలకు గాను ఈ ఆర్థిక సంవత్సరంలో 2942.48 కోట్ల రూపాయలు రైతులకు అంది ఇవ్వాలని లక్ష్యంగా పెట్టుకొనుగా గడిచిన మూడు నెలల్లో బ్యాంకర్లు1058.87 కోట్ల రూపాయలు పంట రుణాలు అందించినట్టు తెలిపారు. 35.99శాతం వృద్ధి సాధించామని తెలిపారు. వ్యవసాయ రంగంలో ఈ ఆర్థిక సంవత్సరానికి గాను 5625.92 కోట్ల లక్ష్యంగా పెట్టుకొనగా బ్యాంకర్లు గడిచిన మూడు నెలలో1951.68 కోట్ల రూపాయలు అందించడం జరిగిందని ఎల్ డి ఎ కలెక్టర్ కు తెలిపారు. భారీ చిన్న మధ్య తరహా పరిశ్రమలకు ఈ ఆర్థిక సంవత్సరంలో 16 24.49 కోట్ల రూపాయలు ప్రజలకు అందించాలని బ్యాంకాంగ్ లక్ష్యంగా పెట్టుకొనగా గడిచిన మూడు నెలల్లో 460.74 కోట్లు అందించి 28.36శాతం సాధించాలని తెలిపారు. ప్రాధాన్యత ఉన్న రంగాలకు 7570.66 కోట్లు రుణాలు పెట్టుకొనగా గడిచిన మూడు నెలలు 247.61 కోట్లు ప్రజలకు అందించి 32.33శాతం వృద్ధి సాధించారని పేర్కొన్నారు .ఈ కార్యక్రమంలో డిసి సి కన్వీనర్ ఎల్ డి ఎం బాపూజీ, ఆర్బిఐ ఏజీఎం గౌమతి, నాబార్డ్ జీయమ్ సత్యనారాయణ, డి ఆర్ డి ఓ వీవి అప్పారావు, సిపిఓ ఎల్ కిషన్, వ్యవసాయ అధికారి శ్రీధర్ రెడ్డి, డిసిఓ పద్మ ,ఇండస్ట్రియల్ అధికారి సీతారాం, పశుసంవర్ధక శాఖ అధికారి శ్రీనివాస్ ,అన్ని బ్యాంకుల కంట్రోలర్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజా సమస్యలను విస్మరిస్తే పోరాటాలు

- సీపీఐ(ఎం) జిల్లాకార్యదర్శివర్గ సభ్యులు బండ శ్రీశైలం

నవతెలంగాణ- మునుగోడు



కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా సమస్యలను విస్మరిస్తే ప్రజలకు ఎర్రజెండా అండగా ఉండి పోరాటాలు చేస్తుందని సీపీఐ(ఎం) జిల్లాకార్యదర్శివర్గ సభ్యులు బండ శ్రీశైలం అన్నారు . గురువారం రాత్రి స్థానిక ఆ పార్టీ కార్యాలయంలో పట్టణ మహాసభ నిర్వమించారు. మునుగోటి స్వామి జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జమిలీ ఎన్నికల విధానానికి కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలపడం సరైన విధానం కాదన్నారు. 2029 నుంచి ఒకే దేశం- ఒకే ఎన్నిక విధానాన్ని ఎన్డీఏ ప్రభుత్వం కేంద్ర క్యాబినెట్లో ప్రవేశపెట్టడం ఫెడరల్ స్ఫూర్తికివిరుద్ధమన్నారు. గత ఎన్నికల ముందు బీజేపీనిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఇస్తాననిహామీ ఇచ్చిన హామీని తుంగలో తొక్కిందన్నారు.ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం హామీనిచ్చిన 6 గ్యారంటీలనుఅమలు చేయడంలో పూర్తిగా విఫలమైందన్నారు. రుణమాఫీ కొంతమందికి మాత్రమే చేశారని, మిగిలిన రైతులందరికీ కూడారుణమాఫీని వర్తింపజేయాలని కోరారు. అనంతరం మునుగోడు పట్టణ కార్యదర్శిగా యాస రాణి శ్రీనును మూడోసారి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి మిర్యాల భరత్ , మండల కమిటీ సభ్యులు యాస రాణి శ్రీను , వేముల లింగస్వామి , యాట యాదయ్య , యం ప్రవీణ్ ,బోడుపల్లి శ్రీశైలం , యాట రాజు , యాస రాణి వంశీ, ఎండి సిద్ధిక్ , బి రాంబాబు , యాట శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.

చైతన్యంతోనే.. పోషకాహార లోపానికి అడ్డుకట్ట

- అదనపు కలెక్టర్ పూర్ణచంద్ర

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్



ఆహారపు అలవాట్లలో మార్పులు, చైతన్యంతోనే సమాజంలో పోషకాహార లోపాన్ని అరికట్టవచ్చని నల్గొండ జిల్లా అదనపు కలెక్టర్ టి.పూర్ణ చంద్ర పేర్కొన్నారు. జాతీయ పోషకాహార మాసోత్సవం సందర్భంగా సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ (సీబీసీ) ఆధ్వర్యంలో అందరికీ పోషకాహారం పై నల్గొండ లో నిర్వహిస్తున్న మూడు రోజుల కార్యక్రమంలో భాగంగా రెండవ రోజు శుక్రవారం గర్భిణులు, బాలింతలు, యువతులు పాల్గొన్నారు. ఈ సదస్సులో తాజా ఆహార మార్గదర్శకాలు, స్థూల-సూక్ష్మ పోషకాల ప్రాధాన్యం, ఆహారంలో పోషక వివరాలను గుర్తించే విధానం వంటి అంశాలతో కూడిన ఫోటో ప్రదర్శనను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైవిధ్యభరితమైన పోషకాహార అంశాలపై అవగాహనతో కూడిన సమాచారాన్ని ప్రజలందరికీ చేరవేయడం ఒక సవాలు అని అన్నారు. ఫీల్డ్ పబ్లిసిటీ ఆఫీసర్ కోటేశ్వర రావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో తల్లీబిడ్డల ఆరోగ్య విభాగం ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ అరుంధతి గర్భిణులు, బాలింతలు తీసుకోవలసిన జాగ్రతలు వివరించారు. సమతుల ఆహారంతో పోషకలోపాన్ని అధిగమించ వచ్చని తెలిపారు. జిల్లా సంక్షేమ అధికారి సక్కుబాయి ప్రభుత్వం అమలుచేస్తున్న మహిళా, శిశు సంక్షేమ పథకాలను వివరించారు.

గర్భిణులకు సీమంతాలు...

అనంతరం గర్భిణులకు సామూహిక సీమంతాలు నిర్వహించగా అదనపు కలెక్టర్ ఈ సందర్భంగా పోషక ఆహార వంటల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. కళాకారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో మహిళా శిశు సంక్షేమ అభివృద్ధి అధికారులు పాల్గొన్నారు.

స్థల వివాదంపై ఉత్కంఠ

- ఘటనా స్థలాన్ని పరిశీలించిన ఆర్టీసీ ఆర్ఎం రాజశేఖర్, డీఎస్పీశివరాం రెడ్డి

నవ తెలంగాణ -నార్కట్ పల్లి



మండల కేంద్రంలో బస్టాండ్ సమీపాన ఉన్న రహదారి వెంట ప్రార్ధనా మందిరం ఆర్టీసీ అధికారులు, స్థానికుల మధ్య ఉత్కంఠ నెలకొంది.రహదారి వెంట ఉన్న స్థలం ఆర్టీసీకి సంబంధించిందని రోడ్డు రవాణా సంస్థ అధికారుల వాదన, 60 సంవత్సరాలుగా ఇదే స్థలంలో ప్రార్థనా మందిరం కొనసాగుతుందని స్థానికుల వాదనతో శుక్రవారం ఈ స్థలంపై ఉత్కంఠ నెలకొంది. దీంతో ఎలాంటి అవాంఛనీయ సంఘటన లు చోటు చేసుకోకుండా పోలీసు ప్రత్యేక బలగాలు ఈ వివాద స్థలంవద్దకు చేరుకొని ఇరువురితో చర్చలు జరిపే ప్రయత్నం చేశారు . ఈ సంఘటనా స్థలానికి ఆర్టీసీ ఆర్ఎం రాజశేఖర్, ఆర్టిసి విజిలెన్స్ ఎస్పి శ్రీనివాస్ నల్లగొండ డీఎస్పీ శివరాం రెడ్డి చేరుకొని ఆలయ పూర్వపరాలు, ఆర్టీసీ స్థల రికార్డులను పరిశీలించారు. ఎట్టకేలకు స్థానిక పోలీస్ స్టేషన్లో ఈ వివాదం రాత్రి వరకు కొనసాగి సద్దుమణిగింది. ఆర్టీసీ స్థల వివాదం ను ఆర్టీసీ అధికారులు రోడ్డు రవాణా సంస్థ ఎండి సజ్జనర్ దృష్టికి ఫోన్ ద్వారా సమాచారం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐ నాగరాజు ఎస్సై క్రాంతికుమార్ పాల్గొన్నారు.

మహిళలకు రక్షణ లేకుండా పోయింది

- ఐద్వా జిల్లా కార్యదర్శి మేకనబోయిన సైదమ్మ

నవతెలంగాణ-సూర్యాపేట



జిల్లాలో మహిళలపై రోజురోజుకు రక్షణ లేకుండా పోయిందని , లైంగికదాడులు, వేధింపులు రోజురోజు పెరిగిపోతున్నాయని ఐద్వా జిల్లా కార్యదర్శి మేకనబోయిన సైదమ్మ అన్నారు. శుక్రవారం స్థానిక ఎంవీఎన్ భవన్ లో జరిగిన ఐద్వా రూరల్, 3 టౌన్ మహాసభలో ఆమె మాట్లాడారు. మహిళల రక్షణ పట్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిమ్మకు నీరెత్తినట్టుగా వ్యవహరిస్తున్నారన్నారు. నిత్యావసర వస్తువులు కూడా 14 రకాల వస్తువులు రేషన్ ద్వారా ఇవ్వాలని పేర్కొన్నారు. పింఛన్లు సకాలంలో ఇవ్వాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారెంటీ లను అమలు చేయాలని, రేషన్ కార్డులు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు .అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు. రూరల్ అధ్యక్ష కార్యదర్శులు గా పంతం నవ్య, నోముల ఎల్లమ్మ లను ఎన్నుకోగా సూర్యాపేట త్రీ టౌన్ అధ్యక్ష కార్యదర్శులుగా ఆదిమల్ల సునీత, నల్ల మేకల సైదమ్మ లు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యురాలు మద్దెల జ్యోతి, జిల్లా కమిటీ సభ్యురాలు కోట సృజన, పంతం కౌసల్య ,చింత సైదమ్మ ,పంతం విమల, పంతం సునీత, మోదుగులక్ష్మి, నల్ల మేకల సంధ్య ,నాగలక్ష్మి, రేణుక ,భవాని, జానమ్మ, లక్ష్మి, మంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

శిక్షణతో సహాయకులకు ఎంతో ఉపయోగం

- మిషన్ భగీరథ సూపరింటెండెంట్ ఇంజనీర్ వై కృష్ణయ్య

నవతెలంగాణ-రామన్నపేట

గ్రామీణ స్థాయిలో మంచినీటి సరఫరా మెరుగుదలకు నాలుగు రోజులపాటు మంచినీటి సహాయకులు తీసుకున్న శిక్షణ వారికి ఎంతగానో ఉపయోగకరంగా ఉంటుందని మిషన్ భగీరథ సూపరింటెండెంట్ ఇంజనీర్ వై కృష్ణయ్య, ఎంపీడీవో భూక్య యాకుబు నాయక్ అన్నారు. మిషన్ భగీరథ (ఆర్డబ్ల్యూఎస్) గ్రామీణ మంచినీటి సహాయకులకు నాలుగు రోజులపాటు ఇచ్చిన శిక్షణ కార్యక్రమం చేతి పంపు శిక్షణతో శుక్రవారం తో ముగిసింది. ఈ సందర్భంగా శిక్షణ తీసుకున్న 28 మంది మంచి నీటి సహాయకులకు ధ్రువపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ శిక్షణతో మంచినీటి నాయకులు గ్రామస్థాయిలో మంచినీటి సరఫరా లో ఏర్పడే చిన్న చిన్న సమస్యలను వారు పరిష్కరించుకోవడానికి వీలవుతుందని వారు తెలిపారు. సహాయకులు ఈ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ అధికారులు, సహాయకులు పాల్గొన్నారు.

ఎంఈఓను సత్కరించిన జర్నలిస్టులు

నవతెలంగాణ-రాజాపేట

రాజపేట ఎంఈఓ గా బాధ్యతలు స్వీకరించిన చందా రమేష్ ను రాజపేట మండల జర్నలిస్టు అసోసియేషన్ అధ్యక్షులు ఉప్పల రమేష్ ఆధ్వర్యంలో శుక్రవారం మండల వనరుల కేంద్రంలో శాలువాతో ఘనంగా సన్మానించి లక్ష్మి నరసింహ స్వామి అభిషేక లడ్డు ప్రసాదాన్ని అందజేశారు. మిఠాయి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జర్నలిస్టులు చందా రమేష్ కు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెంట రమేష్ మహిపాల్, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

తీన్మార్ మల్లన్నపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు

నవతెలంగాణ-రాజాపేట

తీన్మార్ మల్లన్నపై చర్యలు తీసుకోవాలంటూ రెడ్డి జాగృతి ఆధ్వర్యంలో శుక్రవారం పలు పోలీస్ స్టేషన్లలో ఫిర్యాదు చేశారు. రాజాపేట మండలం నమిల గ్రామానికి చెందిన రెడ్డి జాగృతి జిల్లా అధ్యక్షులు మేక సోమిరెడ్డి వివరాలు తెలిపారు. గత కొన్ని రోజులుగా తెలంగాణ రాష్ట్రంలో ఓసి కులాల్లో ఉన్న పేదవాళ్లకు కేంద్ర ప్రభుత్వం 103 రాజ్యాంగ సవరణ ద్వారా సంక్రమించిన ఈడబ్ల్యూఎస్ 10 శాతం రిజర్వేషన్లను ఈ విషయంపై భారత అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ఇది సరైనదే అని ఇచ్చిన తీర్పును అవహేళన చేస్తూ గత కొన్ని రోజులుగా ఓ ప్రైవేట్ యూట్యూబ్ ఛానల్లో ముఖ్యంగా రెడ్డి జాతిని కించపరుస్తూ నానా దుర్భాషలాడుతున్న తీన్మార్ మల్లన్న పై వెంటనే చట్టరీత్యా తగు చర్య తీసుకుని కేసు నమోదు చేసిఅరెస్టు చేయాలని కోరారు.

సమసమాజ రూపకల్పనకు కృషి చేయాలి

- ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న

నవతెలంగాణ-ఆలేరుటౌన్

జర్నలిస్టులు సమసమాజ రూపకల్పనకు మరింత కృషి చేయాలని, ఉమ్మడి నల్లగొండ, వరంగల్, ఖమ్మం జిల్లాల పట్టాభద్రుల ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న అన్నారు. ఇటీవల రాష్ట్రస్థాయిలో ఎస్ఎల్ఎ, ఎస్జెఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కళాకార్ ,సేవా రత్న రాష్ట్రస్థాయిలో ఉత్తమ జర్నలిస్టుగా అవార్డు పొందిన ఆలేరు నవ తెలంగాణ దినపత్రిక రిపోర్టర్ యేలుగల కుమారస్వామి శుక్రవారం తీన్మార్ మల్లన్నని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్రస్థాయిలో ఉత్తమ జర్నలిస్ట్ అవార్డు పొందినందుకుగాను అభినందించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో పత్రికలు, ప్రచార సాధనాలు కీలకమన్నారు. ఈ కార్యక్రమంలో యాదగిరిగుట్ట మాజీ ఎంపీపీ చీర శ్రీశైలం, నాయకులు నరేందర్ రెడ్డి, తీన్మార్ మల్లన్న టీం సభ్యులు పాల్గొన్నారు.

ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకి సన్మానం

నవతెలంగాణ-ఆలేరుటౌను

మల్లన్న సాగర్ నుండి గంధమళ్ళ (పరివాహక) నియోజకవర్గ ప్రాంత రైతుల కోసం నీటి విడుదలకు కృషి చేసిన ఆలేరు ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ విప్పు బీర్ల ఐలయ్యని అభినందిస్తూ టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి జనగామ ఉపేందర్రెడ్డి సమక్షంలో ఆలేరు మండల కేంద్రంలో శుక్రవారం కాంగ్రెస్ ఆధ్వర్యంలో శాలువా, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంఎ ఏజాజ్, ముదిగొండ శ్రీకాంత్, ఆలేటి అనిల్, పోరళ్ళ సతీష్, మన్నే సంతోష్, మైల వెంకటేష్ పాల్గొన్నారు.

30న చలో హైదరాబాద్

- ఐఎఫ్టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.జనార్థన్

నవతెలంగాణ-ఆలేరుటౌన్

చలో హైదరాబాద్ ఇందిరాపార్క్ ధర్నాలో కార్మిక సమస్యల పరిష్కారం కై గొంతేంతి నినాదిద్దామని, ఐఎఫ్టియు రాష్ట్ర కార్యదర్శి ఆర్ జనార్థన్ అన్నారు. ఆలేరు మండలం సాయి గూడెం గ్రామంలో శుక్రవారం సెప్టెంబర్ 30 చలో హైదరాబాద్ విజయవంతం చేయాలని కోరుతూ గోడ పత్రికను విడుదల చేసి మాట్లాడారు. హమాలీ, ఆటో మోటారు రంగ కార్మికులకు సంక్షేమ బోర్డు ను ఏర్పాటు చేయాలని,బీడీ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో భవన ఇతర నిర్మాణ రంగ కార్మికులు యూనియన్ అధ్యక్షులు ఆలేటి వెంకటేష్, మొలుగోజు నర్సింహాచారి, కుండే కుమార్, ఊదరి ఉప్పలయ్య, ముద్దేపాక చంద్రయ్య, బొడ్డు జహంగిర్, ముద్దేపాక ఎల్లయ్య,బొడ్డు పెద్ద మల్లేష్, గంగదారి మహేందర్ మురళి పాల్గొన్నారు.

గ్రామ సమస్యల పరిష్కారానికి కార్యదర్శుల వినతి

నవతెలంగాణ-ఆలేరుటౌన్

గ్రామపంచాయతీలలో సెక్రటరీలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని కోరుతూ శుక్రవారం, ఉద్యోగ జేఏసీ చైర్మన్ మందడి ఉపేందర్ రెడ్డి, శ్రీ భగత్, టీఎన్జీవో అధ్యక్షుల ఆధ్వర్యంలో యాదాద్రి డిస్ట్రిక్ట్ ఫోరం సభ్యులు, కలెక్టర్ హనుమంత్ జండగే, అడిషనల్ కలెక్టర్ గంగాధర్, జడ్పీ సీఈవో శోభారాణి, డిఆర్డిఏ, టీ నాగిరెడ్డి, టిజిఓ జిల్లా అధ్యక్షులు, డిస్టిక్ ట్రెజరీ అధికారి జగన్ ని కలిసి వినతి పత్రం అందజేశారు. సమస్యలు పరిష్కరించాలని కోరారు.

పంటనష్టపోయిన రైతులను ఆదుకోవాలి

నవతెలంగాణ-చండూరు

అకాల వర్షం కారణంగా మండల పరిధిలోని వివిధ గ్రామాలలో పత్తి పంట, ఇతర పంటలువేసుకున్న రైతులు నష్టపోయారని, వారిని ప్రభుత్వం ఆదుకోవాలనిసీపీఐ(ఎం) మండల కార్యదర్శి జెర్రిపోతుల ధనంజయ గౌడ్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని నేర్మట గ్రామంలో రైతులు వేసుకున్న పత్తి పంటను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇటీవల కురిసిన వర్షాల వలన తెల్ల బంగారం ఎర్ర బారిందన్నారు. నెర్మట గ్రామంలో పత్తి పంట వేసుకున్న రైతులు కొంపెల్లి ఉశయ్య బురకల అంజయ్య మాధగోని హనుమంతు వీరి పంటలు వర్షాల కారణంగా పూర్తిగా నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. మండల పరిధిలోనిఏ గ్రామాలలోఏ పంట నష్టపోయిందోవ్యవసాయ అధికారులు, రెవెన్యూ అధికారులు పంటల వారిగా సర్వే చేసి, నష్టపోయినరైతాంగాన్ని ఆదుకోవాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ గ్రామ శాఖ కార్యదర్శి బల్లం స్వామి, రైతు సంఘం నాయకులు కొత్తపల్లి నరసింహ,గ్రామ రైతులుకొంపెల్లి ఉషయ్య, మాధగోని హనుమంత, బుర్కల అంజయ్య, ఈరగట్ల యాదయ్య, నారాపాక లింగాలు, ఈరటి వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

- **తిరుమలగిరి సాగర్** :మండల నూతన విద్యాధికారిగా తిరుమలగిరి జడ్పీహెచ్ఎస్ హెచ్ఎంగా విధులు నిర్వహిస్తున్న కొనమంచిలి శ్రీనివాస్ శుక్రవారంబాధ్యతలు స్వీకరించారు. ఆయనకు మండల పరిధిలోని పిఎస్ హెచ్ఎంలు, జడ్పీహెచ్ఎస్ హెచ్ఎంలు, ఉపాధ్యాయులు ,ఉపాధ్యాయుల సంఘాలు , ఎంఆర్సి సిబ్బంది ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.పుష్పగుచ్ఛం అందించి శాలువాతో ఘనంగా సన్మానించారు.
- **శాలిగౌరారం** : సంపూర్ణ పౌష్టికాహారం తీసుకుంటే గర్భిణీ స్త్రీలకు సంపూర్ణ ఆరోగ్యం కలుగుతుందని నకిరేకల్ ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారిని అస్రా అంజుమ్ అన్నారు. మండల స్థాయి పోషణ్ మాసోత్సవాల సందర్భంగా శుక్రవారం ఆకారం అంగన్వాడి కేంద్రంలో గర్భిణీ స్త్రీలకు సామూహిక సీమంతం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో జ్యోతిలక్ష్మి మాట్లాడుతూ పోషక విలువలు కలిగిన ఆహారం తీసుకుంటే ఎలాంటి రోగాలు దరి చేరవని, చిన్నారులు ఆరోగ్యంగా ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ సంధ్యారాణి, మండల వైద్యాధికారిని సూర్య శిల్ప, ఐసిడిఎస్ సూపర్వైజర్ భవాని, అంగన్వాడి టీచర్లు తదితరులు పాల్గొన్నారు.
- **నకిరేకల్** : స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో భాగంగా నకిరేకల్ మున్సిపాలిటీ పరిధిలో ఉన్న పాఠశాలల్లో విద్యార్థులచే స్వచ్ఛ ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం విద్యార్థులకు డ్రాయింగ్ కాంపిటీషన్ నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బాలయ్య, గౌతమి స్కూల్ ప్రిన్సిపాల్ శంకర్, మున్సిపల్ ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ నాగరాజు, విద్యార్థులు పాల్గొన్నారు.
- **నార్కట్ పల్లి** : అక్టోబర్ 24 న ఓయూ లో జరిగే పీడీఎస్యూ అర్ధ శతాబ్ది ఉత్సవాలను జయప్రదం చేయాలని కోరుతూ శుక్రవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పోషణ ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్ యు జిల్లా కార్యదర్శి పోలె పవన్ .నాయకులు చెరుకు సురేష్,మాదాసు రవి, దేవర మధు, మతంగి వెంకట్, కేతన్, వర్షిత్, విష్ణువర్ధన్, నారాయణ, మాధవ్, ప్రభు తదితరులు పాల్గొన్నారు.
- బహుజన సమాజ్ పార్టీ జిల్లా కోశాధికారిగా మండల పరిధిలోని ఎల్లారెడ్డిగూడెం గ్రామానికి చెందిన మేడి వాసుదేవ్ నియామకం అయ్యారు.శుక్రవారం ఒక ప్రకటనలో ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఏ కుల రాజారామ్ పేర్కొన్నారు.
- **తిరుమలగిరి** : స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో భాగంగా మున్సిపాలిటీలో వ్యక్తిగత , పరిసరాల శుభ్రత, సీజనల్ వ్యాధులపై శుక్రవారం పురపాలక శాఖ, ఫౌండేషన్ ఎన్జీఓ సంయుక్తగా కళాజాత నిర్వహించారు. ప్రజలందరూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని,ఇంటి చుట్టుప్రక్కల నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని,తడి చెత్త,పొడి చెత్త వేరుచేయాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పురపాలక సంఘం చైర్మన్, కమిషనర్ , మేనేజర్ ,జూనియర్ అసిస్టెంట్,ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ వార్డ్ ఆఫీసర్స్, బిల్ కలెక్టర్స్, మెప్మా సిబ్బంది పురపాలక సిబ్బంది, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.
- **నాంపల్లి** : మండల విద్యాశాఖాధికారిగా మండలంలోని పసునూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కాంప్లెక్స్, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు కే.మల్లికార్జున్ రావు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా టీఎస్పీఆర్టీయూ మండల శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రఘువర్ధన్ రావు, బాలాజి ఆయనకు శుభాకాంక్షలు తెలియజేసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్థానిక జెడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు అజయ్ కుమార్, ఉపాధ్యాయులు వెంకటయ్య, రాము, నరేందర్ కుమార్, కిరణ్, సైదులు, ఉషాలత, రాజశేఖరం, విజయలక్ష్మి, కోటేశ్వరరావు, విజయ్ కుమార్, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.
- **మర్రిగూడ** : మండల నూతన విద్యాశాఖ అధికారిగా నియమితులైన బిట్టు శ్రీనివాసును శుక్రవారం మండల కేంద్రంలోని మండల విద్యాధికారి కార్యాలయంలో టీఎస్ యూటీఎఫ్ మండల కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఆ సంఘం మండల అధ్యక్షులు నాగవరం శ్రీనివాసరావు మాట్లాడుతూ మండల విద్యాధికారికి సంఘం తరపున అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సాంస్కృతిక కన్వీనర్ గిరి యాదయ్య,ఉపాధ్యక్షులు ఎస్.వెంకట్ కుమార్,ప్రధానోపాధ్యాయులు ఏ.మాలతి,రామతులసి, విఠల్, శ్రీనివాస్, రజనీకాంత్, రాజేశ్వరి, ఉపాధ్యాయులు రజియొద్దీన్, శ్రీనివాస్, వెంకటయ్య,లింగస్వామి, తదితరులు పాల్గొన్నారు.

బధిరుల డిగ్రీ కళాశాల ఏర్పాటుకు కృషి: ఎమ్మెల్యే

నవతెలంగాణ-మిర్యాలగూడ



మిర్యాలగూడ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బధిర విద్యార్థులు తయారి చేసిన అనేక రకాల లిహాండ్ క్రాఫ్ట్, కళాకృతుల స్టాల్ ను స్థానిక శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి సందర్శించారు. బధిర విద్యార్థుల ప్రతిభను ప్రశంసించారు. అలాగే విద్యార్థులకు శిక్షణ ఇచ్చిన సందీపా రెడ్డి అభినందించారు అలాగే వారికి గిన్నిస్ బుక్ వరల్డ్ రికార్డు సాధించినందుకు గాను వారిని శాలువాతో సన్మానించారు.ఉపాధ్యాయుల విన్నపించినట్టుగా వచ్చే విద్యా సంవత్సరానికి బధిరుల కోసం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రత్యేక కోర్సులి ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తామని అన్నారు. ప్రతిభ కలిగిన యువతను ప్రోత్సహించేందుకు వారిలో మరింత నైపుణ్యం పెంచేందుకు 15 కోట్లతో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లి నీ కూడా త్వరలో మిర్యాలగూడలో ఏర్పాటు చేస్తామన్నారు. హ్యాండ్ మేడ్ ప్లాస్టిక్ రహిత వస్తువుల, తయారీలను , వాడకాలను పెంచడం వలన క్రమ క్రమంగా ప్లాస్టిక్ నీ పూర్తిగా నియంత్రించగలం అన్నారు. అందులో భాగంగానే మొదట ప్లాస్టిక్ కవర్స్ నియంత్రణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది.. దీనికి మీ అందరి సహకారం చాలా అవసరమన్నారు.అనంతరం జూనియర్ కళాశాల భవనం నిర్మాణం పూర్తికకపోవడంతో విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారు అని క్లాస్ రూమ్స్ పరిశీలించి విద్యార్థులతో మాట్లాడారు. త్వరగా నిర్మాణ పనులు పూర్తి అయ్యే విధంగా అధికారులకు ఆదేసిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ నాయకులు నూకల వేణుగోపాల్ రెడ్డి పాల్గొన్నారు.

ప్రజల సౌకర్యం కోసమే ఉచిత నేత్ర వైద్య శిబిరం

- మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి
- బొక్కామంతుల పాడులో ఉచిత వైద్య శిబిరం ప్రారంభం

నవతెలంగాణ-నిడమానూరు



గ్రామీణ ప్రజల సౌకర్యం కోసమే ఉచిత నేత్ర వైద్య శిబిరాని ఏర్పాటు చేసినట్లు మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి తెలిపారు. శుక్రవారం మండలం లోని బొక్కమంతుల పాడు గ్రామం లో పుట్టా ప్రభాకర్ రెడ్డి జ్ఞాపకార్థం గా యడవల్లి రంగశాయి రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఆయన రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుమారు అరవై లక్షల వ్యయం తో కళ్లద్దాలు మందులు వైద్య శిబిరం లో ఏర్పాటు చేయడం హర్షించదగ్గ విషయమని నిర్వాహకును అభినందించారు. కంటి సమస్యలు ఉన్న ప్రతీ ఒక్కరు ఈ శిబిరంలో పాల్గొని తమ సమస్యలను పరిష్కరించుకోవాలని కోరారు. ఈ సందర్భంగా నిడమనూరు మార్కెట్ కమిటీ చైర్మన్ గా తమకు అవకాశం కల్పించిన్నందుకు పార్టీ మండల అధ్యక్షుడు అంకతి సత్యం మాజీ జడ్పీటీసీ అంకతి రుక్మిణి దంపతులు జానారెడ్డి యడవల్లి రంగశాయి రెడ్డి కి మర్యాదపూర్వకంగా కలిసి ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమం లో యువజన విభాగం రాష్ట్ర కార్యదర్శి యడవల్లి వల్లభ్ రెడ్డి డీసీసీ అధ్యక్షులు శంకర్ నాయక్ మాజీ జడ్పిటీసి కొండేటి మల్లయ్య కర్నాటి లింగారెడ్డి చంద్రశేఖర్ రెడ్డి మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కొండా శ్రీనివాస్ రెడ్డి పీసీసీ డెలిగేట్ సభ్యులు ముంగి శివమారయ్య యాదవెల్లి నరేందర్ రెడ్డి నూకల వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

26 పంచాయతీ రాజ్ రోడ్లు మంజూరు

- మరో 27 రోడ్లకు ప్రతిపాదనలు
- మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి

నవతెలంగాణ-చండూరు



మునుగోడు నియోజకవర్గం లో నల్గొండ జిల్లా పరిధిలో ఉన్న మునుగోడు, చండూరు, నాంపల్లి, మర్రిగూడెం, గట్టుప్పల్ మండలాల లో మంజూరైనా 26 పంచాయతీ రాజ్ రోడ్ల పనులపై శుక్రవారం మునుగోడు లోని తన వ్యక్తిగత క్యాంపు కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు. మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి పనులు ఏ స్టేజిలో ఉన్నాయి, టెండర్ ప్రాసెస్ పూర్తయిన తర్వాత మొదలయ్యాయా లేదా, సంబంధిత కాంట్రాక్టర్లు నిర్దేశించిన సమయంలో పూర్తి చేస్తారా లేదా అనే విషయాలపై సుదీర్ఘంగా చర్చించారు. మరో 27 రోడ్లకు ప్రతిపాదనలు చేసినట్లు ఆయన తెలిపారు. పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క తో మాట్లాడి ఈ రోడ్లను మంజూరు చేయించానని, రోడ్ల నాణ్యత విషయంలో భద్రత విషయంలో రాజీ పడొద్దు అని అధికారులకు కాంట్రాక్టర్లకు సూచించారు. రోడ్డు నిర్మాణంలో భాగంగా ప్రమాదపు మూలమలుపులను తొలగించాలాన్నారు. ఒకసారి రోడ్డు నిర్మాణాలు జరిగితే దానిపై కొన్ని లక్షల కుటుంబాలు ప్రయాణం చేస్తాయని రోడ్ల నిర్మాణము భద్రతగా ఉండాలని సంబంధిత అధికారులను కోరారు. నాణ్యత పనుల పైన అధికారులు ఎవరైనా అలసత్వం వహిస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

రేపటి నుంచి టీఎస్ యూటీఎఫ్ జిల్లా మహాసభలు

నవతెలంగాణ-తిరుమలగిరి

ఈనెల 29, 30 తేదీల్లో సూర్యాపేటలో నిర్వహించే టీఎస్ యుటిఎఫ్ సూర్యాపేట జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని ఆ సంఘం జిల్లా కార్యదర్శి సున్నపోజు సోమయ్య, జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ పల్లె అనిల్ కుమార్ కోరారు. శుక్రవారం మండలకేంద్రంలో ఆ సంఘం మండల మహాసభ నిర్వహించారు. అనంతరం మండల నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా చిల్లంచెట్టి రవీందర్, ప్రధాన కార్యదర్శిగా కాటి వెంకటయ్య,ఉపాధ్యక్షులు జిల్లపల్లి జానయ్యమహిళా ఉపాధ్యక్షురాలు పి. నాగమ్మకోశాధికారిగా ఎస్కే రహీం, ఎఫ్ డబ్ల్యూ ఎఫ్ మండల కన్వీనర్ ఆర్ యాదయ్య, జిల్లా ప్రతినిధులుగా డి. శ్రీనివాసచారి, డి.ఎల్లయ్య తదితరులు ఎన్నికైనారు.ఈ కార్యక్రమంలో మండల మాజీ అధ్యక్షులు చల్లగుండ్ల సోమయ్య,బి. నాగయ్య, నాగార్జున, ఎస్కే రవి, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

అర్వపల్లి : ఈనెల 29, 30 తేదీల్లో సూర్యాపేట జిల్లా కేంద్రంలో జరిగే టీఎస్యూటీఎఫ్ ఐదో జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కాకి శ్రీనయ్య నోముల వెంకటేశ్వర్లు ఒక ప్రకటనలో తెలిపారు. సూర్యాపేటలో జై ఫంక్షన్ హాల్ లో ఈ మహాసభను నిర్వహించనున్నట్టు తెలిపారు.

తహసీల్దార్ కార్యాలయంలో అదనపు కలెక్టర్ తనిఖీ

నవతెలంగాణ-ఆలేరుటౌన్



ఆలేరు తహసిల్దార్ కార్యాలయాన్ని, శుక్రవారం జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బెన్ షాలోమ్ ఆకస్మిక తనిఖీ చేశారు. రికార్డులు పరిశీలించారు. భూ సంబంధిత సమస్యల గురించి ఆరా తీశారు. ధరణిలో, భూ సమస్యల పరిష్కారంలో ఎదురవుతున్న అంశాల గురించి చర్చించారు. సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

తొండ్లాయి చెరువును పరిశీలించిన అధికారులు

నవతెలంగాణ కథనానికి స్పందన

నవతెలంగాణ-నార్కట్‌పల్లి



మండల పరిధిలోని తొండ్లాయి ఆరాం చెరువులో అక్రమంగా బోర్లు వేసి చెరువులు కబ్జా చేసిన తీరుపై నవ తెలంగాణ దినపత్రిక లో వచ్చిన కథనానికి తహసిల్దార్ ఎల్ వెంకటేశ్వరరావు, విద్యుత్ శాఖ ఏఈ చంద్రశేఖర రావు, ఐబి ఇంజనీర్ అధికారులు శుక్రవారం చెరువును సందర్శించి చెరువు లో ఉన్న మోటార్లను సీజ్ చేయడం, విద్యుత్ కనెక్షన్లను తొలగించడం చేశారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

దేశ భవితవ్యం అంగన్వాడీ టీచర్ల చేతుల్లో ఉంది

- కలెక్టర్ తేజస్ నందు లాల్ పవార్

నవతెలంగాణ-సూర్యాపేట

దేశ భవితవ్యం అంగన్వాడీ టీచర్ల చేతుల్లో ఉందని కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ అన్నారు. గురువారం సాయంత్రం స్థానిక విజయ ఫంక్షన్ హాల్ లో ఐసీడీఎస్ ప్రాజెక్టు సూర్యాపేట అర్బన్ వారు నిర్వహించిన పోషణ అభియాన్ లో భాగంగా పోషణ మాసం ప్రాజెక్టు లెవెల్ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. అంగన్వాడీ కేంద్రాలలో పిల్లలకు అందించే పౌష్టికాహారం వారు నేర్పే బోధన వల్ల భవిష్యత్తులో పిల్లలు ఆరోగ్యవంతంగా ఉండి అన్నింటిలో పోటీపడతారని తెలిపారు. మూడేండ్ల నుండి ఐదు ఏండ్ల వయసు వరకు పిల్లల మెదడు అభివృద్ధి చెందడానికి పోషకాహారం చాలా అవసరం ఉంటుందని పేర్కొన్నారు. అంగన్వాడీలలో ఉన్న పిల్లలను జాగ్రత్తగా పోషణ లోపం లేకుండా చూడాలని, పిల్లలను అంగన్వాడీ కేంద్రాలకు తప్పక హాజరయ్యేలా చూడాలని పేర్కొన్నారు. గర్భిణులు మంచి ఆహారం తీసుకుంటే పుట్టబోయే బిడ్డ కూడా ఆరోగ్యవంతంగా పుడతాడని అంగన్వాడి ఆరోగ్య కార్యకర్తల సేవలను ఉపయోగించుకోవాలని బాలింతలకు ,తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. గర్భిణులకు, బాలింతలకు పిల్లలకు పౌష్టిక ఆహారం ,వ్యక్తిగత శుభ్రత వంటి విషయాలపై సందేశం ఇచ్చారు. ప్రత్యేకంగా అంగన్వాడి సేవలు పొందలేనటువంటి వలస కార్మిక కుటుంబాల పిల్లల పట్ల సరియైన నిబద్ధతతో పని చేయాలని అంగన్వాడీ కార్యకర్తలకు



సూచించారు. అనంతరం కలెక్టర్ చేతుల మీదుగా సామూహిక అన్న ప్రసన్న , అక్షరాభ్యాసం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి నరసింహారావు, ప్రాజెక్టు సిడిపిఓ సుబ్బలక్ష్మి ,మెడికల్ ఆఫీసర్, పోషణ అభియాన్ డిస్టిక్ కో ఆర్డినేటర్, సూపర్వైజర్స్, మహిళా సాధికారత అధికారులు, పోషణ అభియాన్ బ్లాక్ కోఆర్డినేటర్లు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

డి-37 ,40 కాలువల ద్వారా చెరువులు నింపాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

డి-37, డి-40 కాలువల ద్వారా చెరువుల నింపి రైతులకు సాగునీరు అందించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం తిప్పర్తి మండలంలో వివిధ గ్రామాలలో కాలువలను చెరువులను సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో పరిశీలించారు. ఈ సందర్భంగా సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ కాలువల ద్వారా రైతులకు సాగునీరు అందించి ఆదుకోవాలని కోరారు. రాష్ట్రవ్యాప్తంగా అధిక వర్షం కురిసి ఆ నీరు సముద్రపాలు అవుతున్నాయని వాటిని కాలువల ద్వారా చెరువులు నింపడం వల్ల రైతులకు ఎంతో ఉపయోగపడతాయని ఆ సాగునీటి ద్వారా వ్యవసాయం చేయడంతో రైతులకు కొంచెం ఊరట లభిస్తుంది అన్నారు. మండలంలో కోటప్ప మత్తడి కాల్వను పూర్తి చేయడం ద్వారా కొన్ని వందల ఎకరాలు సాగుకు వస్తాయని, వెంటనే కోటప్ప మత్తడి కాలువను పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా డి- 40 కాల్వ ద్వారా పూర్తిస్థాయిలో మరమ్మతులు చేసి కాలువ చివరి వరకు రైతులకు సాగునీరు అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా



కమిటీ సభ్యులు నన్నూరి వెంకటరమణారెడ్డి, మండల కార్యదర్శి మన్నెం బిక్షం, మండల కమిటీ సభ్యులు భీమగాని గణేష్, దొంగరి వెంకన్న, జంజీరాల ఉమా, వంగాల యాదగిరి రెడ్డి, మైల సైదులు, శంకరయ్య బ్రహ్మచారి, శంకర్, భిక్షం, చిన్న లింగయ్య, పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.



కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అభివృద్ధి ప్రదాత

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

చౌటుప్పల్ మండలం గుండ్లబావి గ్రామపంచాయతీ పరిధిలోని రెడ్డి భావి గ్రామంలో మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి సహకారంతో 10 లక్షల హెచ్ఎండిఏ నిధులతో గౌడ సంఘ భవనానికి మాజీ జెడ్పిటిసి చిలుకూరు ప్రభాకర్ రెడ్డి మండల ఇన్‌చార్జ్ పబ్బు రాజు గౌడ్ శుక్రవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా చిలుకూరి ప్రభాకర్ రెడ్డి పబ్బు రాజు గౌడ్ మాట్లాడుతూ మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో చౌటుప్పల్ మండలాన్ని మరింత అభివృద్ధి చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు బోయ దేవేందర్, కాంగ్రెస్ బ్లాక్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి మున్సిపల్ అధ్యక్షులు సూర్వి నరసింహ గౌడ్, అర్ధ వెంకటరెడ్డి బొడిగె బాలకృష్ణ గౌడ్ గుండ్లబావి కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు గంగాపురం వెంకటేశం గుండ్లబావి గౌడ సంఘం అధ్యక్షులు బాలాగోని ఆంజనేయులుగౌడ్, నందగిరి పరమేష్, మాధగోని రామస్వామి, పల్లె జంగయ్య, పల్లె శేఖర్, నందగిరి నరసింహ, నందగిరి మల్లయ్య ఉన్నారు.

మత చాందసవాదులకు శ్రీలంక ఫలితాలు చెంపపెట్టు

నవతెలంగాణ-మోత్కూర్

కమ్యూనిజానికి కాలం చెల్లిందంటూ.. కమ్యూనిస్టుల పని అయిపోయిందనే మత చాందస వాదులకు శ్రీలంక ఎన్నికల ఫలితాలు చెంప పెట్టులాంటిదని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు అన్నారు. శుక్రవారం మోత్కూర్ మండలం దత్తప్పగూడెం గ్రామంలో గ్రామశాఖ మహాసభలో వారు మాట్లాడారు. ఈ సమాజంలో పేదరికం, అసమానతలు, ఆకలి బాధలు ఉన్నంత కాలం కమ్యూనిస్టులు ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో శాఖ కార్యదర్శి మామిడి కృష్ణ, మండల కమిటీ సభ్యులు దడిపల్లి ప్రభాకర్, మామిడి పద్మ, యల్లయ్య, రమేష్ పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) మోత్కూర్ పట్టణ శాఖ కార్యదర్శుల ఎన్నిక

మోత్కూర్ పట్టణ శాఖ మహాసభ శుక్రవారం సుందరయ్య కాలనీలో నిర్వహించారు. ఈ సందర్బంగా కార్యదర్శిగా కందుకూరి నర్సింహా, పోతాయిగడ్డ కార్యదర్శిగా, కూరేళ్ళ నరేష్, పార్టీ మహిళా సంఘం కార్యదర్శిగా ఎండీ తహేరా,ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు, జిల్లా కమిటీ సభ్యులు బొల్లు యాదగిరి, విలేకరులకు తెలిపారు. అనంతరం నూతనంగా కార్యదర్శులుగా ఎన్నికైన, వారు మాట్లాడుతూ.పట్టణంలోనెలకొన్న, ప్రజా సమస్యలపై నిరంతరం ఉద్యమాలు నిర్వహిస్తూ, కార్యకర్తలకు అందుబాటులో ఉండి, పార్టీ నిర్మాణం, బలోపేత్తానికి కృషిచేస్థామని అన్నారు.

భగత్ సింగ్ స్పూర్తితో ఉద్యమించాలి

నవతెలంగాణ-రామన్నపేట

భగత్ సింగ్ స్పూర్తితో యువత, విద్యార్థులు మారక ద్రవ్యాలు, మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా, విద్యారంగ సమస్యలపై ఉద్యమించాలని ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి పుట్టల ఉదయ్ కుమార్ తెలిపారు. భగత్ సింగ్ జయంతి సందర్భంగా స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శుక్రవారం భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలవేసి విద్యార్థులతో కలిసి జోహార్ అర్పించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల నాయకులు గట్టు నరేష్, సంతోష్, శివ, నవీన్ పాల్గొన్నారు.

ధరణి ఆపరేటర్లకు వేతనాలు విడుదల చేయాలి

నవతెలంగాణ -నేరేడుచర్ల

భూముల రిజిస్ట్రేషన్లు చేసేందుకు నియమించిన 671 ధరణి ఉద్యోగుల వేతనాలు 7 నెలలుగా పెండింగ్‌లో ఉన్నాయని, వాటిని మంజూరు చేయాలని శుక్రవారం ధరణి అపరెటర్ల సంఘం ఆధ్వర్యంలో తహసిల్దార్‌కి వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో ధరణీ ఆపరేటర్లు గణేష్ పాల్గొన్నారు.

జమిలీ ఎన్నికలతో ప్రజాస్వామ్యానికి ప్రమాదం

- జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు కందాల ప్రమీల

నవతెలంగాణ-కేతపల్లి



జమిలీ ఎన్నికలతో ప్రజాస్వామ్యానికి ప్రమాదం పొంచి ఉన్నదని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు కందాల ప్రమీల అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఆ పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ మండల కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం జమిలి ఎన్నికల విధానాన్ని అమలు పరచాలని ప్రయత్నం చేస్తా ఉంది జమిలీ ఎన్నికల పద్ధతి ఆర్ఎస్ఎస్ బీజేపీ విధానం దీనితో దేశంలో ప్రజాస్వామ్యానికి ప్రజల ఓటు హక్కు ప్రమాదం పొంచి ఉందన్నారు. రాష్ట్రాల్లో మధ్యంతర ఎన్నికలకు విలువ లేకుండా పోతుందని, మోడీ పాలనలో నిత్యవసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగి ప్రజలపై భారాలు పడతాయన్నారు. రోజు రోజుకు దేశంలో నిరుద్యోగం పెరిగి ఉపాధి ఉపాధి అవకాశాలు లేక ప్రజల కొనుగోలు శక్తి క్షీనించి పోతావుందన్నారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకిస్తూ సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో జరిగే ప్రజా పోరాటాలలో ప్రజలందరూ కలిసి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు బొజ్జచిన్న వెంకలు సీపీఐ(ఎం) మండల కార్యదర్శి చింతపల్లి లూర్దు మారయ్య సీపీఐ(ఎం) మాజీ మండల కార్యదర్శి లకపాక రాజు, సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు కోట లింగయ్య గుండ గాని శ్రీను చెరుకు సత్తయ్య గోలి ఎల్లయ్య వీరబోయిన చౌడయ్య వంగూరి వెంకన్న అల్లి ప్రభాకర్ కేశవులు గాదె సత్తిరెడ్డి ఊర యల్లయ్య పాల్గొన్నారు.

నిజాయితీ చాటుకున్న యాదగిరి

- పోగొట్టుకున్న బ్యాగు బాధితురాలికి అందజేత
- యాదగిరిని సన్మానించిన వన్ టౌన్ సీఐ రాజ శేఖర్ రెడ్డి

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్



జిల్లా కేంద్రంలోని ప్రకాశం బజార్ ప్రాంతంలో నాలుగు తులాల బంగారు ఆభరణాలు, పదివేల నగదు తో తనకు దొరికిన బ్యాగును బిక్షాల యాదగిరి వన్టౌన్ సిఐ రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో బ్యాగు పోగొట్టుకున్న జిల్లా కేంద్రంలోని సవర్కర్ నగర్ కి చెందిన బాధితురాలు గోగికర్ పద్మావతి కి అప్పగించారు. దీంతో నిజాయితీ చాటుకున్న భిక్షాల యాదగిరిని వన్టౌన్ సీఐ రాజశేఖర్ రెడ్డి సన్మానించారు. వివరాల్లోకి వెళితే సావర్కర్ నగర్ కి చెందిన గోగీకర్ పద్మావతి అనే మహిళ శుక్రవారం ప్రకాశం బజార్ లోని సాయి బేకరీకి వచ్చి, బ్యాంకుకు వెళుతున్న సమయంలో తన చేతిలో ఉన్న బ్యాగు రోడ్డుమీద పడిపోయింది. బ్యాగును చూసుకోకుండానే పద్మావతి అక్కడి నుండి వెళ్ళిపోయింది. అదే సమయంలో దానిని గమనించిన సాయి ఆర్టికల్స్ షాప్ యజమాని బిక్షాల యాదగిరి తన షాపుకు వచ్చిన కస్టమర్ సహాయంతో బ్యాగును భద్రపరిచారు. బాధితురాలు ఇంటికి వెళ్ళిన తర్వాత బ్యాగ్ చూసుకుని వన్ టౌన్ పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించగా, సిఐ రాజశేఖర్ రెడ్డి స్పందించి వెంటనే క్రైమ్ సిబ్బంది శ్రీకాంత్ ను పంపి సీసీటీవీ ఫుటేజ్ పరిశీలిస్తూ చుట్టుపక్కల వారిని విచారిస్తున్న సమయంలో, సాయి ఆర్టికల్స్ షాప్ యజమాని బిక్షాల యాదగిరి భద్రపరిచిన బ్యాగును బాధితురాలికి చూపించగా బ్యాగు తనేదేనని చెప్పింది.అందులో ఉన్న నగదు, బంగారం సరిగా ఉందని తెలిపింది. నిజాయితీని చాటుకున్న యాదగిరిని, క్రైమ్ సిబ్బంది శ్రీకాంత్ కు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపి వన్ టౌన్ సీఐ చేతుల మీదుగా బ్యాగ్ ను తీసుకుంది. ఈ సందర్భంగా సిఐ రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ మానవత్వంతో ప్రతి ఒక్కరు ఆలోచించాలని ఎవరైనా ఇతరులు వారి వస్తువులను పోగొట్టుకున్నట్లయితే పోలీస్ స్టేషన్ లో అందజేయాలని, భాదితులకి బాధ్యతగా వారి వస్తువులని తిరిగి అందజేసినట్లయితే కలిగే సంతృప్తి వెలకట్టలేదని అన్నారు.

కూలి రేట్ల పెంపు కోసం జాయింట్ మీటింగ్ ఏర్పాటు చేయండి

నవతెలంగాణ-క్లాక్‌టవర్



పవర్ లూమ్ కార్మికుల కూలి రేట్ల పెంపు కోసం యజమానులతో జాయింట్ మీటింగ్ ఏర్పాటు చేయాలని తెలంగాణ పవర్ లూమ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా ప్రధాన కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య కోరారు. శుక్రవారం అసిస్టెంట్ లేబర్ కమిషనర్ అరుణకుమారిని కలిసి యజమానులతో జాయింట్ మీటింగ్ ఏర్పాటు చేయాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2024 మార్చి 31 నాటికి ఒప్పంద గడువు ముగిసినప్పటికీ నూతన రేట్ల పెంపుదల కోసం యాజమాన్యాలకు అనేక మార్లు వినతి పత్రాలు ఇచ్చినా స్పందించడం లేదన్నారు. ఆరు నెలలు అవుతున్న యాజమాన్యం నిర్లక్ష్యం వహిస్తున్నారని లేబర్ అధికారులు జోక్యం చేసుకొని పవర్ లూమ్ యాజమాన్యం ,కార్మికులతో జాయింట్ మీటింగ్ ఏర్పాటు చేసి నూతన రేట్ల పెంపుదల కోసం చర్చించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ పద్మా నగర్ ఏరియా అధ్యక్షుడు గంజి నాగరాజు, కార్యదర్శి సూరపెల్లి భద్రయ్య జిల్లా ప్రచార కార్యదర్శి పసునూరి యోగానందం, ఐ డి ఏ అర్జలబావి ఏరియా అధ్యక్షులు పెండెం బుచ్చి రాములు, కార్యదర్శి దేవులపల్లి గిరిబాబు ,కోశాధికారి నిమ్మనగోటి సైదులు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు మృతి

- ఒకరికి తీవ్రగాయాలు

నవతెలంగాణ -మునుగోడు



ఎదురెదుగా బైకులు ఢీకొని ఇద్దరు యువకులు అక్కడికక్కడే మృతి చెందగా, ఒకరికి తీవ్రగాయాలైన ఘటన శుక్రవారం మండల కేంద్రంలోని చొల్లెడు రోడ్‌లో చోటుచేసుకుంది . స్థానికులు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మునుగోడు మండల కేంద్రానికి చెందిన రేవెల్లి నాగరాజ్ (19) చొల్లేడు నుండి మునుగోడు కు వస్తుండగా , మర్రిగూడ మండలంలోని నర్సిరెడ్డిగూడెం కు చెందిన కీలకత్తుల ఆంజనేయులు (23) , బొమ్మ గోని నరేష్ నల్గొండ నుండి మునుగోడు మీదిగా చొల్లేడు కు గ్రామానికి వెళ్లే రోడ్డు వెంట తమ సొంత ఊరుకు వెళ్తున్నాడు. మునుగోడు గ్రామ చివరిలో రెండు బైకులు ఎదురెదురుగా ఢీకొనడంతో అక్కడికక్కడే రేవెల్లి నాగరాజు , కిలకత్తుల ఆంజనేయులు మృతిచెంచారు. బొమ్మ గోని నరేష్ కు తీవ్రంగా గాయాలు కావడంతో 108 లో ఆసుపత్రికి తరలించారు . విషయం తెలుసుకున్న స్థానిక ఎస్సై చందా వెంకటేశ్వర్లు సంఘటనా స్థలాన్ని పరిశీలించారు . మృతి చెందిన కుటుంబ సభ్యులకు విషయం తెలియజేశారు . మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం నల్గొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుల కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తామని తెలిపారు.

ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటాలకు సిద్ధం కావాలి

నవతెలంగాణ-సూర్యాపేట



కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటాలకు సిద్ధం కావాలని సీపీఐ(ఎం) వన్ టౌన్ కార్యదర్శి వల్లపు దాసు సాయికుమార్ పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక 8 వ వార్డులో జరిగిన పార్టీ శాఖ మహాసభలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు అనేక వాగ్దానాలు ఇచ్చి అధికారంలోకి వచ్చిందని పేర్కొన్నారు. అధికారంలోకి వచ్చి9 నెలలు అవుతున్న ఇచ్చిన వాగ్దానాన్ని నేటికీ అమలు చేసిన పాపాన పోలేదన్నారు. 100 రోజుల్లో ఇచ్చిన హామీలు అమలు చేస్తామని చెప్పిన ప్రభుత్వం నేటికీ అమలు చేయలేదని విమర్శించారు.అనంతరం పార్టీ 8వ వార్డు శాఖ కార్యదర్శిగా టేకుల సుధాకర్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు మరిపెల్లి వెంకన్న, గోరుగంటి రమేష్, మరి పెల్లి రేణుక, బత్తినివెంకన్న తదితరులు పాల్గొన్నారు.

డివిజన్ స్థాయి బాలబాలికల క్రీడలు ప్రారంభం

నవతెలంగాణ -నేరేడుచర్ల

స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా హుజూర్‌నగర్ డివిజన్ స్థాయి అండర్ 17 మరియు అండర్ 14 బాల బాలికల కబడ్డీ క్రీడోత్సవాలు మండల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పెంచికల్ దిన్నె లో శుక్రవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎల్.శ్రీనివాసరావు అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ బచ్చలకూరి ప్రకాష్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలలోనే నాణ్యమైన విద్య తో పాటుగా, శారీరక మానసిక ఆరోగ్యాన్నిచ్చే క్రీడల పట్ల కూడా ప్రాధాన్యత ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి డి.సోమ సుందర్ రెడ్డి, అరబండి రామచంద్రయ్య కనకదుర్గ ట్రస్ట్ చైర్మెన్ వల్లంశట్ల. వెంకటేశ్వరరావు, నేరేడుచర్ల మున్సిపల్ వైస్ చైర్‌ఫర్సన్ అలక సరిత, నేరేడుచర్ల, గరిడేపల్లి, పాలకవీడు మండల విద్యాధికారులు పి.సత్యనారాయణ రెడ్డి, పి.ఛత్రు నాయక్, ఇ.కాటయ్య నేరేడుచర్ల మాజీ సర్పంచ్ కొణతం సత్యనారాయణరెడ్డి, మాజీ ఎంపీటీసీ వీరమాచనేని కృష్ణయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఖమ్మం వరద బాధితులకు విరాళాల సేకరణ

నవతెలంగాణ -నేరేడుచర్ల



తెలంగాణ ఉద్యమ నిరుద్యోగ కళాకారుల సంఘం ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లా వరద బాధితుల సహాయార్థం ఆ సంఘం రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు జిల్లా అధ్యక్షులు పేరాల యాదగిరి ఆధ్వర్యంలో ఆరు రోజులుగా మండల కేంద్రంలో విరాళాలు సేకరిస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల కేంద్రంలో కళాకారులు వారి మాట- ఆట-పాట కళారూపాలతో ఇంటింటికి తిరుగుతూ విరాళాలు సేకరిస్తున్నట్లు తెలిపారు. ఈ కళాబృందంలో ఆ సంఘం నాయకులు కోటా వీరస్వామి, ఆకారపు ఉపేందర్, పాముల వెంకటేష్, పాముల కృష్ణ, శ్రీను, మహిళా విభాగం నాయకురాలు ములకలపల్లి సంతోషమ్మ, నాగలక్ష్మి, వెంకటమ్మ, సువర్ణ, నెమ్మాది క్రాంతి, సరిత, పేరాల దయానంద్ తదితరులు పాల్గొన్నారు.

'గెలుపోటములను సమదృష్టితో చూడాలి'

నవతెలంగాణ-బీబీనగర్

విద్యార్థులు క్రీడల్లో గెలుపు ఓటములను సమదృష్టితో చూసే లక్షణాలు అలవర్చుకోవాలని విద్యతోపాటు వినయం, క్రమశిక్షణ నేర్చుకోవాలని కాంగ్రెస్ జిల్లా నాయకులు గోలి పింగళ్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని బట్టుగూడం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో గత రెండు రోజులుగా ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులకు మండల స్థాయి క్రీడా పోటీలు జరుగుతున్న నేపథ్యంలో చివరి రోజు గెలుపొందిన విద్యార్థులకు ఆయన బహుమతులను అందజేసి మాట్లాడారు.అనంతరం క్రీడా నిర్వాహకులు శాలువా మెమోంటుతో సత్కరించినారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి సురేష్ రెడ్డి, బట్టుగూడం ప్రధానోపాధ్యాయులు దివాకర్ యాదవ్, ఉపాధ్యాయులు సత్యం నాయకులు ఓవల్ దాస్ లక్ష్మణ్, పింగళి అన్న సేవాదళ్ అధ్యక్షులు ఎండి మోయిన్, తుమ్మల నరసింహారెడ్డి, ఎలుగుల నరేందర్, అధ్యాపక బృందం, తదితరులు పాల్గొన్నారు.

పేదలకు ఇండ్లు మంజూరు చేయాలి

సీపీఐ(ఎం) మండల కార్యదర్శి- సిర్పంగి స్వామి

నవతెలంగాణ-వలిగొండ రూరల్

ఇండ్లు లేని పేదలందరికి ఇండ్లను మంజూరు చేసి కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి సిర్పంగి స్వామి డిమాండ్ చేశారు. శుక్రవారం మండల పరిధిలోని అరూర్ గ్రామంలో పార్టీ ఆధ్వర్యంలో సర్వే నిర్వహించి మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఇండ్లు లేని పేదలందరికి ఇండ్లను మంజూరు చేస్తామని హామీని ఇచ్చారని అదేవిధంగా మహిళలకు నెలకు 2500 రూపాయలు ఇస్తామని ఇచ్చిన హామీలు నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం) నాయకులు పిట్టల అంజయ్య,సిపిఎం గ్రామశాఖ కార్యదర్శి బూడిద మణెమ్మ, సైదులు, బోగారం అండాలు, పుల్లకొల్ల పుష్పలత పాల్గొన్నారు.

'పత్తి చేను ధ్వంసం'

నవతెలంగాణ - నాంపల్లి

గతంలో జరిగిన భూమి పంచాయతీ దృష్టిలో పెట్టుకొని 5ఎకరాల పత్తి చేనును ధ్వంసం చేసిన సంఘటన మండలంలోని మహమ్మదాపురం గ్రామంలో చోటుచేసుకుంది. పంట నష్టపోయిన రైతు చెప్పిన వివరాల ప్రకారం... మండలంలోని మహమ్మదాపురం గ్రామానికి చెందిన మలిగిరెడ్డి చంద్రారెడ్డి తనకు వంశపారంపర్యంగా తల్లిదండ్రుల నుండి వచ్చిన మహమ్మదాపురం రెవిన్యూ పరిధిలోని సర్వేనెంబర్ 390 లో భూమిని సుమారు 50 సంవత్సరాల పైగా అనుభవంలో ఉంటూ సాగు చేసుకుంటున్నాడు. తన సొంత తమ్ముడైన మలిగిరెడ్డి పర్వత రెడ్డి తనకు వంశపారంపర్యంగా వచ్చిన భూమిని ఇతరులకు అమ్ముకొని కొంతకాలంగా ఈ 390 సర్వే నెంబర్ భూమిలో తనకు వాటా వస్తుందని గొడవ పడుతున్నాడు. ఈ గొడవల కారణంగానే మలిగిరెడ్డి పర్వత రెడ్డి అతని కుమారుడు ప్రవీణ్ రెడ్డి లు బుధవారం రాత్రి తన భూమిలోని పత్తి చేనును ట్రాక్టర్ తో దున్ని పూర్తిగా ధ్వంసం చేశారని అనుమానం ఉన్నదని వారిపై నాంపల్లి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు.. అహర్నిశలు కష్టపడి సుమారు లక్ష రూపాయల పైగా పెట్టుబడి పెట్టి పత్తి చేను వేశామని, రెండు మూడు రోజులలో పత్తి ఏరుకునే సమయానికి, నోటి దగ్గరకు వచ్చిన పంటను దుర్మార్గంగా ధ్వంసం చేశారని పంట నష్టపోయిన రైతు చంద్రారెడ్డి అతని కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేస్తూ కన్నీరు పెట్టుకున్నారు. సుమారు మూడు లక్షల రూపాయలకు పైగా నష్టం జరిగిందని అధికారులు విచారణ జరిపించి పత్తి చేను ధ్వంసం చేసిన వారిపై చట్టపరంగా చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలని కోరారు.

కంఠమహేశ్వర ఫంక్షన్ హాల్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-మునుగోడు



మునుగోడు మండలంలోని కొంపల్లి గ్రామంలో ఆ గ్రామానికి చెందిన మోగుదాల నాగరాజ్ నూతన నిర్మించిన కంఠమహేశ్వర ఫంక్షన్ హాల్ ను శుక్రవారం మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పట్టణాలను తలపించే విధంగా పల్లెలు అభివృద్ధి చెందే విధంగా అడుగులు వేయాలని అన్నారు . ఈ కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి , కొంపెల్లి మాజీ సర్పంచ్ జాల వెంకటేశ్వర్లు యాదవ్ ,గ్రామ పెద్దలు మక్కెన అప్పారావు ,వెదిరే విజేందర్ రెడ్డి ,నామోజు రత్నాచారి ,కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు దాం యాదయ్య , ఉపాధ్యక్షులు జీడిమెట్ల వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి

నవతెలంగాణ-మునగాల



రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందిన ఘటన మండల పరిధిలోని మాధవరం సమీపంలో శుక్రవారం చోటుచేసుకుంది. ఎస్ఐ ప్రవీణ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. విజయ వాడకు చెందిన రాజారపురాం బాబు(57) దీపావళి పండుగ కోసం మట్టి ప్రమిదలు తెచ్చేందుకు అతని భార్య రమణతో కలిసి హైదరాబాద్‌కు వెళ్ళాడు. ప్రమిదలు కొనుగోలు చేసి మరునాడు ఎపి 39 విఎన్1492 టాటా ఇన్‌ట్రాలో విజయవాడకు బయలు దేరాడు. మార్గమధ్యంలో మాధవరం సమీపంలోకి రాగానే తెల్లవారు జామున వాహనం అదుపుతప్పి హైవే పక్కన వున్న ఐరన్ డ్రిల్స్‌కు ఢీ కొట్టింది. దీంతో రాంబాబు పొట్టలో ఇనుప రాడ్‌లు గుచ్చుకున్నాయి. కుడి చేయి ఎడమ కాలు విరిగి అక్కడికక్కడే మృతిచెందారు. భార్య రమణ, డ్రైవర్లు జానివాసి రోషిబాబు, గోనెల క్రాంతి కుమార్‌కు తీవ్ర గాయాలు కావటంతో చికిత్స కోసం 108లో సూర్యాపేట ప్రభుత్వ వైద్య శాలకు తరలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తు న్నట్లు ఎస్ఐ చెప్పారు.

శ్మశాన వాటికను పట్టించుకోండి మహా ప్రభో..

నవతెలంగాణ-సూర్యాపేట

పట్టణంలోని పుల్లారెడ్డి చెరువు సమీపంలో ఉన్న ఆదిజాంభవుల శ్మశాన వాటిక నిర్మాణం పేరుతో ప్రజాప్రతినిధులు, కాంట్రాక్టర్ చేతులు కలుపుకొని తూతూ మంత్రంగా నిర్మాణం చేసి చేతులు దులుపుకున్నారు. శ్మశాన వాటిక వద్ద దహన సంస్కారాలు అయిన తర్వాత స్నానం చేయడానికి నీటి పైపులు చెడిపోవడంతో నీళ్ల లేక ప్రజలు 5 నెలలుగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గత ప్రభుత్వం పట్టణంలో లక్షలాది రూపాయలు వెచ్చించి వైకుంఠ దామాలను ఏర్పాటు చేసి,అన్ని సౌకర్యాలను కల్పించింది.కాగా అన్ని సౌకర్యాలతో వైకుంఠధామములను ఏర్పాటు చేసి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలిసిన బాధ్యత అధికారులపై, ప్రజాప్రతినిధులపై ఉంది. కానీ పుల్లారెడ్డి చెరువు వద్ద ఉన్న ఆదిజాంభవుల వైకుంఠధామం నిర్మాణం విషయంలో అధికారులు గానీ, ప్రజాప్రతినిధులు గానీ ఎందుకు కపట ప్రేమ చూపిస్తున్నారో అర్థం కావడం లేదని ఆ కులస్తులు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు ప్రజాప్రతినిధులు స్పందించి వెంటనే ఇబ్బందులు తొలగించాలని వారు విజ్ఞప్తి చేశారు.

సంక్షేమ పథకాలను అమలు చేయాలి

నవతెలంగాణ-సూర్యాపేట రూరల్

కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలు చేయాలని సీపీఐ(ఎం) త్రీ టౌన్ కార్యదర్శి మేకనబోయిన శేఖర్ ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారం సూర్యాపేట మండల పరిధిలోని పిల్లలమర్రిలో ఆ శాఖ గ్రామ మహాసభ సైదులు అధ్యక్షతన జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చే వరకు పోరాడుతామన్నారు. ఎర్ర జెండా పోరాటాలతోనే ప్రజా సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 9 నెలలు అవుతున్న నేటికీ ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు పూర్తిస్థాయిలో అమలు కాలేదన్నారు. అనంతరం శాఖ కార్యదర్శిగా తిరిగి ఠీగల లింగయ్యను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా కార్యదర్శి మేకనబోయిన సైదమ్మ ,ఎల్లమ్మ, మల్లమ్మ గంగమ్మ, లక్ష్మమ్మ రాములమ్మ, ఎంకన్న పాల్గొన్నారు.

విద్యార్థులు క్రమశిక్షణతో చదవాలి

నవతెలంగాణ-చివ్వెంల

విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని మాజీ ఎమ్మెల్యే, లయన్స్ క్లబ్ చైర్మెన్ దోసపాటి గోపాల్, చివ్వెంల సింగిల్ విండో చైర్మెన్ మారినేని సుధీర్ రావు అన్నారు. మండలంలోని బండమీది చందుపట్ల గ్రామంలోని ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు లయన్స్ క్లబ్ మాజీ చైర్మెన్ నూకల వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో నోట్ బుక్స్, పెన్నులు, ఇతర సామగ్రి అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.... చిన్న వయసులోనే విద్యార్థులు ఒక లక్ష్యం ఏర్పాటు చేసుకోవాలని చెప్పారు. అనంతరం. నూతనంగా ఎంఈఓగా బాధ్యతలు స్వీకరించిన కళారాణిని పాఠశాల ఉపాధ్యాయులు, లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సన్మానించారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు లక్ష్మారెడ్డి, రీజినల్ చైర్మెన్ గుడిపూడి వెంకటేశ్వరరావు, ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, నవీన్, రవీందర్ రెడ్డి, శబరినాథ్, వంశీ, గుద్దేటి వెంకన్న, చిన్న వెంకన్న, చెరుకు నగేష్, రమేష్, రాజు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఉమ్మడి మండల విద్యాధికారికి వీడ్కోలు

నవతెలంగాణ-పెద్దఅడిశర్లపల్లి

ఉమ్మడి మండల విద్యాధికారిగా ఆరు సంవత్సరాల పాటు విశేష సేవలు అందించిన తరి రాములు బదిలీపై వెళ్తున్న సందర్భంగా ఉపాధ్యాయ సంఘాల నాయకులు శుక్రవారం ఘనంగా సన్మానించి,వీడుకోలు సభలో తమ అనుభవాలను పంచుకున్నారు.ఈ కార్యక్రమంలో పీఏ పల్లి నూతన మండల విద్యాధికారి ఎ. వెంకటయ్య, గుడిపల్లి మండల నూతన విద్యాధికారి ఎస్ శ్రీనయ్య అజ్మాపురం కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు జగదీశ్వర్ రెడ్డి, వద్దిపట్ల కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు ఎన్. శ్రీనివాస్,పీఆర్‌టీయూ టీఎస్ మండల అధ్యక్షులు కేతావత్ మున్నా నాయక్, ప్రధాన కార్యదర్శి రెడ్డిమాణి అనిల్ కుమార్, టీ ఎస్ యుటీఎఫ్ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు చట్టి వెంకటయ్య పి జీవన్ కుమార్, పి వెంకటేశ్వర్లు,సంఘాల జిల్లా నాయకులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

వాటర్ ట్యాంక్ నిర్మాణానికి శంకుస్థాపన

నవ తెలంగాణ-ఆలేరు టౌన్

ఆలేరు పట్టణంలో అమృత్ పథకం ద్వారా నీటి సరఫరా వ్యవస్థను మెరుగుపరచటం కోసం నూతన ట్యాంక్‌ల నిర్మాణాలకు, పైప్‌లను ఏర్పాటు పనులకు శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య శంకుస్థాపన చేశారు. పట్టణంలోని పాత మున్సిపాలిటీ కార్యాలయం వద్ద, ప్రభుత్వ ఇంటర్మీడియట్ కాలేజ్ ప్రాంగణంలో వాటర్ ట్యాంక్‌ల నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు. అంతకు ముందు కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా పూలమాల వేసి నివాళు లర్పించారు. ఆలేరు వాగుకు నీళ్ళు వస్తున్న నేపథ్యంలో స్థానిక గజమాలతో కృతజ్ఞతలు తెలిపారు.

ఆటో డ్రైవర్లంతా ట్రాఫిక్ రూల్స్‌ను పాటించాలి

- ఆటో డ్రైవర్లతో ట్రాఫిక్ సిఐ రాజు అవగాహన సమావేశం

నవతెలంగాణ నల్గొండ కలెక్టరేట్

ఆటో డ్రైవర్లంతా ఆటోలు నడిపే సమయంలో తప్పకుండా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని నూతన ట్రాఫిక్ సిఐ డి.రాజు అన్నారు. శుక్రవారం నల్గొండ పట్టణంలోని క్లాక్ టవర్ సెంటర్లో ట్రాఫిక్ సిఐ రాజు ఆటో డ్రైవర్లతో ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన సమావేశం నిర్వహించారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని వినూత్నంగా ఆటో డ్రైవర్లకు గులాబీ పూలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిబంధనలకు విరుద్ధంగా ఆటోలో నడిపి ప్రాణాల మీదికి తెచ్చుకోవద్దని సూచించారు. తమ వెనుక కుటుంబ సభ్యులు ఆధారపడి ఉన్నారని గుర్తుపెట్టుకుని ఆటోలు సురక్షితంగా నడుపుకోవాలన్నారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారి గురించి తెలిస్తే వెంటనే పోలీసు వారికి సమాచారం అందించి తమ వంతు బాధ్యతలను నిర్వర్తించాలని కోరారు. ఈ సమావేశంలో ఓ ఆటో డ్రైవర్ ఆటోకు సంబంధించి అన్ని పేపర్లతో పాటు డ్రైవింగ్ లైసెన్స్, ఆర్ సి, ఇన్సూరెన్స్ కలిగి ఉండడంతో అతనికి నగదు బహుమతిని అందజేశారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

దళిత క్రైస్తవుల ప్రత్యేక హోదాకోసం నివేదికలు

- తెలంగాణ రాష్ట్ర క్రిస్టియన్ మైనారిటీ వెల్ఫేర్ అసోసియేషన్

నవ తెలంగాణ-సూర్యాపేట

దళిత క్రైస్తవుల ప్రత్యేక హోదాకోసం సుప్రీం కోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ కేజీ బాలకృష్ణన్ కమిషన్‌కు రాష్ట్ర వ్యాప్తంగా అన్నీ ప్రాంతాలనుండి నివేదికలు పెద్ద ఎత్తున సమర్పించాలని తెలంగాణా రాష్ట్ర క్రిస్టియన్ మైనారిటీ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బిషప్ దుర్గం ప్రభాకర్, సూర్యాపేట పాస్టర్స్ గౌరవ సలహాదారులు బిషప్ సిహెచ్. సాల్మన్ రాజు లు పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక బి బి గూడెం లోని రిచ్ ఇండియా చర్చ్ లో జరిగిన సమావేశంలో వారు మాట్లాడారు. నంద క్రైస్తవం, ముస్లిం మతాల్లోకి మారిన దళితులకు ఎస్సీ హోదా కల్పించే అంశంపై అధ్యయనానికి సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ కేజీ బాలకృష్ణన్ నేతృత్వంలో కమిషన్‌ను కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిందని పేర్కొన్నారు. దళిత క్రిస్టియన్లను, దళిత ముస్లింలకు షెడ్యూల్డ్ కులాల(ఎస్సీ) రిజర్వేషన్ హోదా అంశం మరోసారి తెరపైకి వచ్చిందనీ తెలిపారు. వీరి స్థితిగతులపై అధ్యయనానికి సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి కె.జి.బాలకృష్ణన్ సారధ్యంలో కొత్త కమిటీ కేంద్రం ఏర్పాటు చేయటమే ఇందుకు కారణం అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా కోటి సంతకాల సేకరణ చేపట్టి రాష్ట్ర పతికి, దేశప్రధాన మంత్రి ,తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి కీ, జస్టిస్ కే. జి. బాలికృష్ణన్ కమిషన్ కు అందజేస్తామని చెప్పారు. ఈ సమావేశంలో పట్టణ పాస్టర్స్ ఫెలోషిప్ ప్రధాన కార్యదర్శి రెవ. దారావత్ లాకు నాయక్, పట్టణ పాస్టర్స్ ఫెలోషిఫ్ అధ్యక్షులు రెవ. ఇంజమూరి గాబ్రియేల్, నియోజకవర్గ పాస్టర్స్ ఫెలోషిఫ్ గౌరవ సలహాదారులు రెవ. మిట్టగడుపుల హజర్య, పాస్టర్ రాజా బాబు,పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ బ్రదర్ బొల్లు జాన్ పాల్, కోశాధికారి పాస్టర్ ఆర్. స్వర్ధన్ రాజు, కన్వీనర్ పాస్టర్ వి. పిలిఫ్, నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి సమూయేలు, రూరల్ అధ్యక్షులు పాస్టర్ యల్క ప్రభాకర్,యం. రూబెన్, ఏర్పుల క్రిస్టోఫర్,రెవ. డా పంది మార్క్, పాస్టర్ బానోత్ సుధాకర్, పాస్టర్ మిద్దె హెబ్రోన్ రాజు,కొమ్ము హోసన్నా, మోసే, దానియేలు, బోయాజ్, పాల్వాయి అజయ్ పాల్గొన్నారు.

వృద్ధుల సంక్షేమం కోసం పాటు పడుతున్నాం

జిల్లా సంక్షేమ అధికారి శ్రీ.కె నరసింహ రావు

నవతెలంగాణ-సూర్యాపేట

వృద్ధుల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపుతూ వారి సంక్షేమం కోసం పాటు పడుతున్నామని జిల్లా సంక్షేమ అధికారి శ్రీ.కె నరసింహ రావు తెలిపారు. అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం వారోత్సవాలలో శుక్రవారం స్థానిక గాంధీ పార్కు నుండి మినీ ట్యాంక్ బండ్ వరకు నిర్వహించిన వయోవృద్ధుల ర్యాలీ లో ఆయన మాట్లాడారు. తల్లి దండ్రుల బాధ్యత పిల్లలదే అని చెప్పారు. వారిని జాగ్రత్తగా చూసుకోవాలని లేనిచో చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.గాంధీ పార్కు నుండి ర్యాలీ గా వయోవృద్ధులు నినాదాలు ఇచ్చుకుంటూ మినీ ట్యాంక్ బండ్ వద్దకు చేరుకున్నారు. ట్యాంక్ బండ్ వద్ద వయో వృద్ధుల అవగాహనా ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమం లో వయో వృద్ధుల కమిటీ మెంబర్స్, వయో వృద్ధుల అసోసియేషన్ అధ్యక్షులు అర్రే రామకృష్ణ రెడ్డి, జి. విద్య సాగర్ ,హమీద్ ఖాన్,భాస్కర చారి, శ్యాం సుందర్, సిడిపివోలు,సుబ్బలక్ష్మి,శ్రీజ , సూపరింటెండెంట్ హుస్సైనా, సంజీవ, వినోద్ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

తెలంగాణ ఉద్యమకారుల ఫోరం 6వ ఆవిర్భావ ఆత్మీయ సభ


నవతెలంగాణ-క్లాక్‌టవర్

జిల్లా కేంద్రంలో ప్రొఫెసర్ జయశంకర్ సార్ విగ్రహం దగ్గర వద్ద తెలంగాణ ఉద్యమకారుల ఫోరం 6వ ఆవిర్భావ ఆత్మీయ సన్మాన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ ఫోరం జిల్లా అధ్యక్షులు శ్రీను మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారులను గుర్తించడానికి ప్రభుత్వం వెంటనే కమిటీ వేయాలని, సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, గుర్తింపు కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో తోట నరసింహాచారి ముస్తఫా, రవీందర్, రామకృష్ణ, రాంబాబు వెంకటేశ్వర్లు, నగేష్ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

వీర తెలంగాణ సాయుధ పోరాట యోధుడు అలవాల నరసింహా రెడ్డి

నవతెలంగాణ-పెద్దవూర

వీర తెలంగాణ సాయుధ పోరాట యోధుడు అలవాల నరసింహా రెడ్డి అని సీపీఐ(ఎం) మండలం కార్యదర్శి దుబ్బ రామ చంద్రయ్య అన్నారు. శుక్రవారం మండలం లోని తెప్పల మడుగు గ్రామంలో వీర తెలంగాణ సాయుధ పోరాట యోధుల వారోత్సవాలు సందర్భంగా అలవాల నరసింహారెడ్డి, ఆయనతో పాటు పనిచేసిన ఈరబోయిన వెంకయ్య గున్నయ్య, ఇంద్రసేనారెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి జోహార్లు అర్పించారు. ఈసందర్భంగా ఆయన, సీబీటీయూజిల్లా నాయకులు ఎస్కే బషీర్ మాట్లాడుతూ భూమికోసం భుక్తి కోసం పేద ప్రజల విముక్తి కోసం దున్నేవాడికే భూమి కావాలని, ఉద్యమాలు చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా నాయకులు దోరేపల్లి మల్లయ్య,గ్రామ మాజీ సర్పంచ్ వీరబోయిన వెంకటయ్య,గుంజ కరయ్య,వెంకటయ్య,ఆరూరి కొండలు, కృష్ణయ్య, శివ,సైదులు,మాదాల యాదయ్య, అయితగోని నారాయణ తదితరులు పాల్గొన్నారు.



చలో హైదరాబాదును జయప్రదం చేయండి

నవతెలంగాణ -అర్వపల్లి

తెలంగాణ రాష్ట్రంలో కస్తూర్బా గాంధీ పాఠశాలలో పనిచేస్తున్న నాన్ టీచింగ్ వర్కర్ల కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని కోరుతూ ఈ నెల30న ఇందిరాపార్కువద్ద జరిగే మహాధర్నాను జయప్రదం చేయాలని ఐఎఫ్‌టియు జిల్లా సహాయ కార్యదర్శి దేశోజు మధు కోరారు. శుక్రవారం మండల కేంద్రంలో ధర్నా కరపత్రం ఆయన విడుదల చేసి మాట్లాడారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎన్నికల కు ముందు కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ కార్మికుల సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చిందన్నారు. అధికారంలోకి వచ్చి 9 నెలలు గడిచిన పట్టించుకోకుండా నిర్లక్ష్యం వహిస్తు న్నారన్నారు. కేజీబీవీలు స్థాపించినప్పటి నుండి మహిళా కార్మికులు పనిచేస్తున్న ఉద్యోగ భద్రత లేదన్నారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, పిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీ నాన్ టీచింగ్ వర్కర్స్ అసోసియేషన్ జిల్లా కమిటీ సభ్యురాలు ఎల్లమ్మ, మానస, సంధ్య, పద్మ స్వప్న, స్వర్ణ, మమత, జ్యోతి, సునిత, తదితరులు పాల్గొన్నారు.

నూతనకల్ : రాష్ట్రంలో కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో పనిచేస్తున్న నాన్ టీచింగ్ వర్కర్ల కనీస వేతనాలను 26 వేల రూపాయలకు పెంచాలని ఐఎఫ్‌టియు జిల్లా ప్రధాన కార్యదర్శి గంటా నాగయ్య అన్నారు శుక్రవారం మండల పరిధిలోని ఎడవల్లి ఆవాస ప్రాంతమైన గుండ్ల సింగారం కస్తూర్బ విద్యాలయంలో ఈనెల 30న హైదరాబాద్ లో ఇందిరా పార్క్ వద్ద జరిగే మహాధర్నా, ర్యాలీ కరపత్రాన్ని విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీ నాన్ టీచింగ్ వర్కర్స్ అసోసియేషన్ జిల్లా సహాయ కార్యదర్శి జ్యోతి,లలిత, సునంద, మంజులమ్మ, కవిత, ప్రమీల, మల్లికాంబ, తదితరులు పాల్గొన్నారు.

అండర్ పాస్ బ్రిడ్జి నిర్మించాలని వినతి

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని లింగోజిగూడెం బస్ స్టాప్ వద్ద దివీస్ పరిశ్రమ ముందు అండర్ పాస్ బ్రిడ్జిలు నిర్మించి లింగోజిగూడెం ప్రజల ప్రాణాలు కాపాడాలని శుక్రవారం చౌటుప్పల్ ఆర్డీవోకు వినతిపత్రం అందజేశారు. గతంలో దివిస్ పరిశ్రమ ముందు రోడ్డు దాటుతుండగా ఇక్కడ చాలామంది మృతి చెందారు ఆ విషయాన్ని గుర్తించి నేషనల్ హైవే అధికారులు పైవిధంగా అండర్ పాస్ బ్రిడ్జిలు నిర్మించి ప్రజల ప్రాణాలు కాపాడాలని బాతారాజు దశరథ విన్నవించారు.

విద్యా యాత్రలు విద్యార్థులకు జ్ఞాన దాయకం

నవతెలంగాణ-నకిరేకల్

ప్రజల జీవనస్థితిగతులు సంస్కృతి సంప్రదాయాలతోపాటు చరిత్రలో ఆయా ప్రాంతాలకున్న విశిష్టతను తెలుసుకునేందుకు విద్యా యాత్రలు ఉపకరిస్తాయని నకిరేకల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రధానాచార్యులు డా.బెల్లి యాదయ్య అన్నారు. శుక్రవారం కళాశాల యువ టూరిజం క్లబ్ ఆధ్వర్యంలో జరిగిన ప్రపంచ పర్యాటక దినోత్సవ కార్యక్రమంలో మాట్లాడారు. యువ టూరిజం క్లబ్ ద్వారా పర్యాటక రంగ అభివృద్ధికి కృషిచేయాలని, విజ్ఞానంతోపాటు పర్యాటక రంగం ద్వారా అద్భుతమైన ఉపాధి అవకాశాలనూ పొందవచ్చునని చెప్పారు. అనంతరం కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతిని ఘనంగా నిర్వహించారు. అధ్యాపకులు నాగు, హరిత, మధుసూదనరెడ్డి, ప్రవీణ్ రెడ్డి, శ్రీనివాస్, శ్రీనివాసాచారి పాల్గొన్నారు.